వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 26 సెప్టెంబర్ 2023

## డిప్యూటీ కలెక్టర్ ప్రసన్నలక్ష్మీకి ఘన సన్మానం

**నందలూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త**



నందలూరు మండలం టివి పురం పంచాయతిలో సెక్రటరిగా విధులు నిర్వహిస్తున్న గత నెలలో ఎపిపిఎస్సి పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో మూడో స్థానం సాధించిన కంబాల కుంట లక్ష్మీప్రసన్న చిత్తూరు జిల్లాలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి నేడు నందలూరుకు వచ్చిన ఆమెకు మండల ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మన నందలూరు టంగుటూరు గ్రామస్థురాలు అయిన లక్ష్మీప్రసన్న ఉన్నతశిఖరాలు ఎన్నో అధిరోహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా వక్ఫ్‌బోర్డు ప్రధాన కార్యదర్శి సయ్యద్ అమీర్, వైఎస్ఆర్‌సిపి రాష్ట్ర బిసి కార్యదర్శి గోపినేని హిమగిరి యాదవ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు నరసింహులు, సుబ్బారెడ్డి, ఓర్సు శ్రీను పాల్గొన్నారు.

## రెజ్లింగ్ పోటీలలో గుడిపాడు విద్యార్థి ప్రతిభ

**దువ్వూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**




మండల పరిధిలోని గుడిపాడు గ్రామానికి చెందిన వి.వెంకట కవిత ఈనెల 23, 24 తేదీల్లో విశాఖపట్నం చంద్రయాన్ పాలెం జిల్లా పరిషత్ హైస్కూలులో జరిగిన గ్రాపింగ్, రెజ్లింగ్ పోటీలలో గుడిపాడు విద్యార్థి ప్రతిభ కనబరిచింది 13 జిల్లాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా జూనియర్ 53 కేజీల విభాగంలో 2 బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ బాలిక తిరుపతిలోని పద్మావతి యూనివర్శిటీలో డిగ్రీ చదువుతూ ఈ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయిలో పతకాలు సాధించడం పట్ల బాలిక తల్లిదండ్రులు, ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

### రవీంద్రనగర్ బుగ్గవంకలో

# వ్యక్తి దారుణ హత్య

- కత్తితో గొంతు కోసి హత్యకు పాల్పడిన వైనం..
- వివాహేతర సంబంధమే కారణమా..?
- పోలీసుల అదుపులో ప్రధాన నిందితుడు
- పరారీలో అతని స్నేహితుడు
- ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ షరీఫ్
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న తాలూకా సీఐ



**కడప క్రైం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**

కడప నగరంలోని రవీంద్రనగర్ బుగ్గవంకలో సోమవారం సాయంత్రం దారుణ హత్య చోటు చేసుకుంది. రవీంద్రనగర్, ఆంజనేయులు వీధికి చెందిన పఠాన్ సద్దాం అనే వ్యక్తి అతని స్నేహితుడు పఠాన్ ఫక్రుద్దీన్ అలియాస్ బబ్లూ అతని స్నేహితుడు రాజాలు కలిసి కత్తితో గొంతుకోసి ఈ దారుణ ఉదంతానికి పాల్పడ్డారు. మృతుని బంధువులు, తాలూకా సీఐ రాజా వివరాల మేరకు.. రవీంద్ర నగర్ ఆంజనేయులు వీధిలో సద్దాం అతని భార్య ఫక్రులు కలిసి జీవనం సాగిస్తున్నారు. వీరికి 5 సంవత్సరాల క్రితం వివాహం అయ్యింది. భార్య ఫక్రు కూడా అదే ప్రాంతానికి చెందిన మహిళ. సద్దాం ఆటో డ్రైవరుగా జీవనం సాగించేవాడు అయితే పక్క వీధికి చెందిన పఠాన్ ఫక్రుద్దీన్ అలియాస్ బబ్లూ మృతుడు సద్దాంతో సన్నిహితంగా ఉంటూ ఇరువురు కలిసి మెలసి తిరుగుతుండేవాడు. ఈ క్రమంలో మృతుడి భార్య ఫక్రుతో నిందితుడు ఫక్రుద్దీన్ సన్నిహితంగా ఉంటూ వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నాడన్న కారణంతో సద్దాం అప్పుడప్పుడు ఫక్రుద్దీన్‌తో గొడవపడుతుండేవాడు. గత 2 నెలల క్రితం నిందితుడు ఫక్రుద్దీన్ జీవనోపాధి నిమిత్తం కువైట్‌కు వెళ్లగా మృతుని భార్య ఫోన్ చేసి కడపకు పిలిపించినట్లు సమాచారం. అంతేకాకుండా సోమవారం మృతుడు సద్దాం భార్యతో సన్నిహితంగా ఉండడాన్ని జీర్ణించుకోలేక ఫక్రుద్దీన్‌తో గొడవపడినట్లు తెలుస్తోంది. మధ్యాహ్నం 3 గంటల సమయంలో బుగ్గవంక వద్ద ఫక్రుద్దీన్, తన స్నేమితుడు ఉన్నామని మృతున్ని పిలవగా సద్దాం అతని స్నేహితులు ఫక్రుద్దీన్ వద్దకు వెళ్లి నలుగురు కలిసి మద్యం సేవించారు. మద్యం మత్తులో మృతుడు సద్దాం ఫక్రుద్దీన్‌పై గొడవకు దిగగా పథకం ప్రకారం ముందుగా తెచ్చుకున్న కత్తితో సద్దాం గొంతు కోయడంతో మృతుడు సద్దాం అక్కడికక్కడే కుప్పకూలిపోయాడు. సమాచారం తెలుసుకున్న భార్య, బంధువులు ఘటనా స్థలానికి చేరుకొని కన్నీరు మున్నీరుగా విలపించారు. సమాచారం తెలుసుకున్న తాలూకా సీఐరాజా, వారి సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గల కారణాలపై ఆరా తీశారు. స్థానికుల సమాచారం మేరకు వివాహేతర సంబంధం ఉండవచ్చని పోలీసులు నిర్ధారణకు వచ్చినట్లు తెలుస్తోంది. హత్యకు పాల్పడిన ఫక్రుద్దీన్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. అతని స్నేహితుడు రాజేష్ పారిపోయినట్లు తెలుస్తోంది. పట్టపగలే జరిగిన ఈ హత్యకు సంబంధించి స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. గత 2 రోజుల క్రితం కడప నగరం ఎన్‌జీవో కాలనీలో ఇలాంటి వివాహేతర సంబంధంతోనే ఓ మహిళ దారుణ హత్యకు గురైన విషయం మరువక ముందే తాజాగా సోమవారం ఇదే తరహా హత్య జరగడం సంచలనం రేపింది. గత కొద్ది రోజులుగా కడప నగరంలో ఇలాంటి హత్యలు తరచూ నిత్యకృత్యమయ్యాయి. పోలీసులు ఇలాంటి వ్యక్తులపై, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిఘా కొరవడిందని దీన్ని బట్టి తెలుస్తోంది. పూర్తి స్థాయి వివరాలు పోలీసుల విచారణలో వెల్లడి కావాల్సి ఉంది. కాగా శాంతిభద్రతల పరిరక్షణపై పోలీసులు దృష్టి సారించాలని పలువురు కోరుతున్నారు.

**ఘటనా స్థలాన్ని పరిశీలించిన డీఎస్పీ**

రవీంద్రనగర్‌లో వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటనా స్థలాన్ని కడప డీఎస్పీ ఎండీ షరీఫ్ పరిశీలించారు. సీఐ రాజా, వారి సిబ్బందితో పాటు మృతుని బంధువులు, వారి కుటుంబ సభ్యులతో హత్య జరగడానికి గల కారణాలను విచారించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తామని నిందితున్ని త్వరలో పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ తెలిపారు.

## టిడిపి అభ్యర్థుల్లో కలవరం

**బద్వేలు అర్బన్, సెప్టెంబరు 24, ప్రభాతవార్త:**

బద్వేలు నియోజకవర్గం టీడీపీకి కంచుకోట. కడప జిల్లా రాజకీయాలను ఒంటి చేత్తో శాసించిన పోరుగడ్డ దివంగత మాజీ మంత్రి బిజివేముల వీరారెడ్డి నాయకత్వంలో ప్రతి గుండెల్ని పసుపు రంగుతో పిండేసిన వీరగడ్డ. 1983 నుంచి 2004 వరకు టీడీపీ జవసత్వాలను తన కౌగిట్లో బంధించుకున్న బద్వేలు నియోజకవర్గం నేడు ఎందుకు మరణశయ్యపై మృత్యు ఘంటికలు మోగిస్తోంది? పునర్విభజనలో ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు అయినప్పటి నుంచి నేటి వరకు ఎందుకు బక్కచిక్కి శల్యమై పట్ట పగలు చుక్కలు చూస్తోంది? ఒంటరిగా అంటరానితనంతో అయోమయంగా బిక్కు బిక్కు మంటూ నేడు ఎందుకు రోజుల్ని లెక్కపడెతోంది? ఎంతో రాజకీయ వైభవాన్ని మూట కట్టుకున్న బద్వేలు టీడీపీ నేడు ఎందుకు పరాజకాల ఊబిలో కూరుకుపోయింది? వీటన్నింటికీ కారణం నిర్లక్ష్యం.. స్వీయ లోపం.. వెరసి పార్టీని బలిపీఠంపైకి నెట్టేశాయని టీడీపీ అధిష్టానం వైఖరి కూడా ఓటమికి ఒక ప్రధాన కారణమని దళిత బీసీ, మైనార్టీ నాయకులు, రాజకీయ మేధావులు విశ్లేషిస్తున్నారు. బద్వేలు నియోజకవర్గం ఎస్సీలకు రిజర్వు కావడం శాపమో, లేక ప్రజలకు ఉన్న స్వీయ ఎన్నిక పరిజ్ఞానర లోపమో తెలియదు కానీ 2004 నుంచి 2019 వరకు జరిగిన ప్రతి అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అడ్డంగా చావు దెబ్బతింటూనే ఉందని పేర్కొంటున్నారు. పునర్విభజన తరువాత 2009లో జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో బద్వేలు మండలం కొత్త చెరువు గ్రామానికి చెందిన డా.అమృత్‌కుమార్, టీడీపీ తరుపున బదరిలో దిగాడు. వృత్తి రీత్యా అసిస్టెంట్ ప్రొఫసర్‌గా పని చేస్తున్న ఆయన తన ఉద్యోగానికి రాజీనామా చేసి మాజీ శాసన సభ్యురాలు విజయమ్మ ఆశీస్సులతో తొలి సారిగా రాజకీయంలో అడుగులు వేశారు. సౌమ్యుడిగా గుర్తింపు తెచ్చుకున్నప్పటికీ వైఎస్ఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ గాలి బలంగా వీస్తున్న సమయంలో బద్వేలులో గట్టి పోటీనే ఇచ్చాడు. అయితే ఎన్నికల్లో ప్రత్యర్థి కమలమ్మ చేతిలో ఓటమి మూట గట్టుకున్నాడు. 2014లో సాధారణ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ తరుపున శ్రీమతి విజయజ్యోతి రంగ ప్రవేశం చేశారు. స్థానిక కలసపాడు వాస్తవ్యురాలైన ఆమె బ్యాంక్ మేనేజర్‌గా పని చేస్తూ తన పదవికి రాజీనామా చేసి తన అదృష్టాన్ని ఆ ఎన్నికల్లో పరీక్షించుకున్నారు. విజయం కోసం శ్రమించినప్పటికీ జయరాములు చేతిలో ఓటమి తప్పలేదు. 2019 ఎన్నికల్లో ఓబులాపురం రాజశేఖర్ వెంకట సుబ్బయ్య చేతిలో ఓటమి చెందారు. బద్వేలు ఎస్సీ సామాజిక వర్గానికి రిజర్వు అయింది. కావునా ఆశావహులు అత్యుత్సాహంతో పోటీ పడుతూ పులి మీద స్వారీ చేస్తున్నారు. ఎప్పుడో 1983లో టీడీపీ అభ్యర్థిగా మొదటి సారి బద్వేలు నియోజకవర్గం నుంచి పోటీ చేసిన దళిత అభ్యర్థి సింగరయ్యతో మొదలైన దళితుల రాజకీయ పతనం 2019 వరకు పతాక స్థాయికి చేరింది. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బద్వేలు నియోజకవర్గం వచ్చే ఎన్నికల్లో గెలుపు దిశగా అడుగులు వేయాలంటే టీడీపీకి ఉన్న పూర్వ వైభవం తిరిగి బద్వేలు గడ్డపై చిగురించాలంటే గతంలో పోటీ చేసిన అభ్యర్థులకే మరలా అవకాశం కల్పించాలని పోటీ చేస్తున్న అభ్యర్థులకు అధిష్టానం ఆర్థికంగా చేయతనివ్వాల్సిన అవసరం ఉందని తెలుస్తోందని తాడిత, పీడిత,దళిత, బీసీ మైనార్టీ బహుజన సంఘాలన్నీ ముక్తకంఠంతో కోరుతున్నాయి.

## బాల్య వివాహాల నమోదు సున్నా శాతంగా నమోదు కావాలి

### కలెక్టర్ విజయ్‌రామరాజు




**కడప సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

జిల్లాలో బాల్య వివాహాల నమోదుకు "0" శాతానికి తీసుకురావాలని.. ఆ దిశగా బాల్య వివాహ నిరోధక కమిటీ సభ్యులు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు.. కడప నగర కమీషనర్ ప్రవీణ్ చంద్, అసిస్టెంట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ లతో కలిసి అన్ని రెవిన్యూ డివిజన్ల అధికారులతో కలిసి.. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, బాల్య వివాహాలను అరికట్టడం, జగనన్న ఆరోగ్య సురక్ష, వైద్యం, విద్య, మహిళా శిశు అభివృద్ధి శాఖలలో పురోగతి, ఎన్నికల నిర్వహణ సన్నద్ధత, నాడు-నేడు పనుల నిర్వహణపై.. జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో బాల్య వివాహాలు నిరోధించే.. కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండే పటిష్టంగా అమలు చేయాలన్నారు. 18 ఏళ్లలోపు బాలికలకు వివాహాలను నిర్వహించే తల్లిదండ్రులు, సహకరించే పెద్దలు, వివాహం చేసుకునే అబ్బాయికి కూడా.. బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షార్హులే.. అన్న విషయాన్ని ప్రజల్లో విస్తృతంగా అవగాహన పెంచే బాధ్యత మహిళా పోలీసులపై ఉందన్నారు. మండల స్థాయిలో మహిళా పోలీసులు.. వైద్య ఆరోగ్య, ఐసిడిఎస్ అధికారుల సమన్వయంతో.. ఆయా మండలాల్లో అంగన్వాడీ, పాఠశాలలు, కళాశాలలో అనీమిక్ సమస్య ఉన్న బాలికలను గుర్తించాలన్నారు. జిల్లా, మండల, డివిజన్ స్థాయిలో కమిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకుని ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. బాల్య వివాహాలు అరికట్టడంలో విఫలమైతే.. సంబంధిత సచివాలయ మహిళ పోలీసు సహా.. సంబంధిత సిబ్బందిపై సస్పెన్షన్ వేటు తప్పదని హెచ్చరించారు. అంగన్వాడీ కేంద్రాలలో.. కేవలం బాలింతలకు, గర్భవతులకు, బాలబాలికలకు మాత్రమే కాకుండా మహిళలకు, వృద్ధులకు కూడా సేవలు సేవలు అందివ్వాలని సూచించారు. వారికి సరైన పౌష్టికాహారం, ప్రణాళిక ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహిస్తూ.. మహిళలు, బాలికలకు రక్త హీనత (అనీమిక్) సమస్యలు రాకుండా ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తల పర్యవేక్షణతో పాటు.. మహిళా పోలీసులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టా లన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సుస్థిర అభివృద్ధి లక్ష్య సాధనకు కృషి చేస్తోందన్నారు. విద్య, వైద్యం, పోషకాహారం, మహిళా శిశు అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. ఆయా శాఖలను పటిష్టం చేసి.. క్షేత్ర స్థాయిలో సత్ఫలితాలను సాధించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాల్లో.. రక్త హీనత ఉన్న 11-19 ఏళ్ల బాలికలను గుర్తించి.. వారికి ఐరన్ టాబ్లెట్స్ పంపిణీ చేయాలన్నారు. పంపిణీసక్రమంగా జరుగుతోందా లేదా అనే అంశాన్ని క్షేత్ర స్థాయిలో ఐసిడిఎస్ పీడి, సంక్షేమ హాస్టల్ల అధికారులు తరచుగా పర్యవేక్షించాలన్నారు. రక్త హీనత ఉన్న 15-49 ఏళ్ల గర్భవతులను పిహెచ్ సీలు, అంగన్వాడీ స్థాయిలో గుర్తించి.. సప్లిమెంట్ ఇప్పించాలన్నారు. 5 ఏళ్లలోపు పౌష్టికాహార లోపం, బరువు తక్కువ ఉన్న (మాల్ న్యూట్రిషన్) పిల్లలకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారనే అంశంపై సంబం దిత అంగన్వాడీ, మెడికల్ అధికారులతో సమీక్షించారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లాలో.. పోలింగా స్టేషన్ల వారీగా సమస్యలను క్లియర్ చేయాలని.. ఈ సమయంలో అయినా ఎన్నికల నిర్వహించేలా.. పోలింగ్ స్టేషన్లలో అన్ని రకాల సదుపాయాలను సంసిద్ధం చేయాలని.. తహాశీల్దార్లను ఆదేశించారు. ఎలాంటి సమస్యలు వున్నా తమ దృష్టికి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ పేర్కొ న్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కడప, జమ్మలమడుగు, బద్వేలు, పులివెం దుల ఆర్డీవోలు ధర్మ చంద్రారెడ్డి, శ్రీనివాసులు, వెంకట రమణ, వెంకటేశ్వర్లు లి హాజరవ్వగా... వేర్వేరు మండలాల నుండి.. డిపివో, జెడ్పి సీఈవోలు ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి , వైద్య ఆరోగ్య శాఖ, విద్యా, ఐసిడిఎస్ శాఖల అధికారులు.. డా. నాగరాజు, డా.హిమదేవి, ప్రభాకర్ రెడ్డిలు, హౌసింగ్ పిడి కృష్ణయ్య, శ్రీ లక్ష్మి, డిఆర్డీఏ, డ్వామా పిడీలు.. ఆనంద్ నాయక్, యదుభూషన్ రెడ్డి, డిసేబుల్ శాఖ ఎడి కృష్ణ కిషోర్, వైద్య ఆరోగ్య, విద్య, సంక్షేమ అనుబంధ శాఖల అధికారులు, తహాశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమీషనర్లు, సిహెచ్‌వోలు, ఎంఎస్ వోలు, మహిళా పోలీసులు, సీడీపీవోలు పాల్గొన్నారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా కొనసాగుతున్న రిలే దీక్షలు

**జమ్మలమడుగు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:**



తెదేపా జాతీయ అధ్య క్షులు, మాజీ సీఎం నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా జమ్మల మడుగు తెదేపా ఇన్‌ఛార్జి చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరా మిరెడ్డి ఆధ్వర్యంలో సోమవా రం జమ్మలమడుగు పాత బస్టాండ్‌లో రిలే దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా భూపేష్ సుబ్బరామి రెడ్డి ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ రిలే నిరాహారదీక్షలలో జమ్మలమడుగు టౌన్ నాయకులు రాయల్ కిరణ్, చిన్న, నవీన్ రాయల్, నాగరాజు, బాబు, మోహన్, వెంకట కృష్ణయ్య, శంకర్, గిరి, లక్ష్మి నరసయ్య, బాలకృష్ణ, మద్దిలేటి, గౌస్‌పీర్, రామాంజనేయులు, వెంకటేష్, లక్ష్మి నరసయ్య, జిలానీ, జీకే గైబు, వంశీ, దాదాపీర్, రహీం, రామచంద్ర, నరసిం హులు, దస్తగిరి, సుబ్బరాయుడు, నాగూర్‌బాషా, సురేష్, గైబూసా, వెంకట సుబ్బారెడ్డిలు పాల్గొన్నారు. దీక్షలో కూర్చున్న వారికి మాజీ ఎమ్మెల్సీ నారాయణ రెడ్డి, మాజజీ ఎమ్మెల్సీ శినాథ్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి, జమ్మలమడుగు టౌన్ తెదేపా నాయకులు, కార్యకర్తలు, దేవగుడి కుటుంబ అభిమానులు, నాయకులు సంఘీభావం తెలిపారు.

## నకిలీ ఎన్‌వోసీలో కొనసాగుతున్న సుదీర్ఘ విచారణ

- రెవెన్యూ అధికారులను విచారిస్తున్న డీఎస్పీ వినోద్‌కుమార్
- 11మంది రైతులను కూడా గుర్తించిన ఉన్నతాధికారులు

**పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :**

పులివెందులలో జరిగిన నకిలీ ఎన్‌వోసీల అక్రమాలు బయటపడి సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఈ విషయంలో ఆర్డీవో కార్యాలయ సిబ్బంది పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు ప్రధాన సూత్రదారి రియల్టర్ శ్రీపతి శ్రీనివాసులును అదుపులోకి తీసుకుని విచారించగా అతనికి సహకరించిన అధికారుల పేర్లను బయట పెట్టినట్లు తెలిసింది. దీంతో డీఎస్పీ వినోద్‌కుమార్ రెవెన్యూ సర్వేయరు సందీప్‌కుమార్‌రెడ్డి, మున్సిపల్ సర్వేయరు వాసుదేవిరెడ్డిని, వీఆర్వో కళానందరెడ్డిలను పిలిపించి ఉదయం నుండి సుదీర్ఘంగా విచారిస్తున్నారు. నకిలీ ఎన్‌వోసీల రైతుల వివరాలను కూడా జిల్లా కలెక్టరు ఆర్డీవోకి పంపినట్లు సమాచారం. ఇందులో చాలా పెద్ద తలకాయలు ఉన్నట్లు తెలిసింది. రేపు కూడా విచారణ కొనసాగే అవకాశాలు ఉన్నాయి.

## అర్జీదారులకు సత్వర పరిష్కారం అందించాలి : కలెక్టర్



**కడప సెప్టెంబర్ 25, ప్రభాతవార్త**

ప్రతి సోమవారం "స్పందన" కార్యక్రమంతో పాటు.. ప్రతి బుధ, శుక్రవారాల్లో నిర్వహిస్తున్న మండల స్థాయి జగనన్నకు చెబుదాం కార్యక్రమం ద్వారా అందిన అర్జీదారులకు సత్వర పరిష్కారం చూపాలని అన్ని శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని స్పందన హాలు నందు.. ప్రజా ఫిర్యాదుల స్వీకరణ "స్పందన" కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజుతో పాటు ట్రైనీ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఎస్డీసి రామ్మోహన్, డ్వామా, ఐసిడిఎస్ పీడిలు యదుభూషన్ రెడ్డి, శ్రీలక్ష్మి .. లు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబం ధిత అధికారులు .. క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి, అర్జీదారుడు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో.. సంబందిత శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే స్పందించేలా ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సీజనల్ వ్యాధులపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్.. లేకుండా అర్జీదారుడు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలన్నారు. అనంతరం అర్జీదారులనుండి వారు అర్జీలను స్వీకరించారు ఈ కార్యక్రమంలో సిపివో వెంకట రావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఈ వీరన్న, ఎల్డిఎం దుర్గా ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి జేడీ నాగేశ్వరరావు, డిఆర్డీఏ పీడి ఆనంద్ నాయక్, పంచాయతీరాజ్ ఎస్ఈ శ్రీనివాస రెడ్డి, హౌసింగ్ పీడి కృష్ణయ్య, ఎస్సి కార్పొరేషన్ ఈడి వెంకట సుబ్బయ్య, బిసి సంక్షేమ శాఖ అధికారి బ్రహ్మయ్య, డిఎమ్ హెచ్ ఓ డా. నాగరాజు, జిజిహెచ్ సూపరింటెండెంట్ డా.రమాదేవి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# 100 ఎకరాల్లో పంటనష్టం

**పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త**



రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు లింగాల మండలంలో సుమారు 100 ఎకరాల్లో పంటనష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లింగాల కుడికాలువకు సంబంధించి పిల్ల కాలువలు నీళ్లన్నీ పొలాల్లోకి వెళ్లడంతో పంటలు ముంపునకు గురయ్యాయి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. లింగాల కుడికాలువ పక్కనే పంట పొలాల్లో నీరు వెళ్లడంకోసం ఒక పిల్ల కాలువను తవ్వారు. ఆ కాలువ అసంపూర్తిగా ఉండటంతో నీళ్లన్నీ చుట్టుపక్కల పంట పొలాల్లోకి వెళ్లాయి. పిల్ల కాలువలు అసంపూర్తిగా ఉండటం వల్లే ఈ నీళ్లన్నీ తమ పొలాల్లోకి వచ్చాయని రైతులు తెలిపారు. పంట నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందేలా ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్తామని వైఎస్ఆర్‌సీపీ నాయకులు తెలిపారు. ముంపునకు గురైన పంట పొలాలను నీటిపారుదల శాఖ ఎస్ఈ మల్లికార్జునరెడ్డి, వైకాపా కడప పార్లమెంటరీ సెక్రెటరీ సారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, అంకాల్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, బాబు, సిద్దప్ప, తదితరులు పరిశీలించారు.



**సర్పంచ్‌తో పాటు 50కుటుంబాలు టిడిపిలో చేరిక**

వార్త 2లో

**డిగ్రీ ఇన్‌స్టెంట్ ఫలితాలు విడుదల** 2లో

**ఆధ్యాత్మికతతో కూడిన దేశభక్తిని పెంపొందించుకోవాలి** 2లో

## ప్రభుత్వ పురుషుల కళాశాలలో అవగాహనా సదస్సు




కడప సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఆధునిక కాలంలో మానవ అక్రమ రవాణా పట్ల మహిళల అక్రమ రవాణా స్త్రీల పట్ల అనుచిత ప్రవర్తన ఎక్కువయ్యాయని, ఇలాంటి అంశాల పట్ల ప్రతి మనిషి ముఖ్యంగా మహిళలు అవగాహన కలిగి ఉండాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి) ప్రిన్సిపల్ డాక్టర్ జి రవీంద్ర నాథ్ అన్నారు. సోమవారం నాడు పెడల్ క్యాంప్ ఫర్ ఫ్రీడమ్ - 2023 అనే కార్య క్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులకు లింగ అసమానతలు, మహిళ ల అక్రమ రవాణా, కౌమారదశపై అవగాహన, లింగ సమానత్వం అనే అంశా ల పట్ల రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల చేత వివిధ రకాల అవ గాహనా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పెడల్ క్యాంప్ ఫర్ ఫ్రీడమ్ కార్య క్రమంలో జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ కోఆర్డినేటర్ డాక్టర్ వి.భాస్క ర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవ శరీరంపై అవగాహన కలిగి ఉండాలని కౌమారదశలో ఎదురయ్యే మార్పుల గురించి అవగాహన కలిగి ఉండి దానికి అనుగుణంగా సర్దుబాటు చేసుకోవాలన్నారు. జిల్లా నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ మణికంఠ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా ప్రస్తుతం దేశంలో అతి పెద్ద సమస్యగా పరిణమిస్తోందని, దాని పట్ల ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కడప దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ద్వారక మాట్లా డుతూ స్త్రీ పురుషులు అందరూ తమ ఫోన్లలో దిశా యాప్ ఉండాలని ఆపద సమయాల్లో మిమ్మల్ని రక్షించే గొప్ప ఆయుధమని, దాన్ని ఎలా వినియో గించాలో వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రమేష్ మాట్లా డుతూ సమాజంలో స్త్రీ పురుషులు అందరూ సమానమని మరీ ముఖ్యంగా కళా శాలలో చదువుకునే విద్యార్థులు అమ్మాయిల పట్ల అనుచితంగా ప్రవర్తించ కూడదని, ఈవ్ టీజింగ్ లాంటి నేరాలకు పాల్పడి మీ బంగారు జీవితాల్ని నాశనం చేసుకోవద్దని అన్నారు. రెడ్ రోప్ కో ఆర్డినేటర్ క్రిసోలైట్ మార్గదర్శ కత్వంలో జరిగిన కార్యక్రమంలో వివిధ కళాశాలల నుంచి విద్యార్థులు వంద లాది కిలోమీటర్ల సైకిల్ తొక్కుకుంటూ ప్రదర్శిస్తున్న మహిళల అక్రమ రవా ణా, సామాజిక న్యాయం, కౌమార విద్య ఇలాంటి అంశాలపై ప్రదర్శించిన పలు రకాల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి కార్యక్రమంలో కళాశాల కోఆర్డి నేటర్లు డా. వై. సావిత్రి, డా. ఏ. నాగరాజు, ఆఫీసర్ డా. ఆర్. నీలయ్య, డా. మహేష్, ఫిజికల్ డైరెక్టర్లు టి. హజరతయ్య, దస్తగిరిరెడ్డి, డాక్టర్ పి. రవిశేఖర్, బి. మహేష్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి సంఘం అధ్యక్షులుగా పుట్టా ప్రభాకర్ యాదవ్

మైదుకూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పుట్టా ప్రభాకర్ యాదవ్ ను మైదుకూరు నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులుగా పార్లమెంట్ అధ్య క్షుడు మల్లెల లింగారెడ్డి నియ మించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ ఈ బాధ్యతను అప్పగించిన పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగా రెడ్డికి మైదు కూరు టీడీపీ ఇంచార్జి పుట్టా సుధాకర్ యాదవ్‌కు కృతజ్ఞతలు తెలిపారు,

## కాంగ్రెస్ ముఖ్య నేతలు జిల్లాకు రాక

### – కాంగ్రెస్‌పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణుప్రీతంరెడ్డి

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



జిల్లాకు కాంగ్రెస్ పార్టీకి సంబం ధించిన రాష్ట్ర ముఖ్య నేతలు మంగళ వారం జిల్లాకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు వై.విష్ణు ప్రీతంరెడ్డి తెలిపారు. సోమ వారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో ఆయన విలేకరుల సమా వేశం నిర్వహించారు. 2024లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు జిల్లా వ్యాప్తంగా ఎపార్టీ శ్రేణులను సంసిద్ధం చేయడానికి ఏ విధంగా పార్టీని బలోపేతం చేయాలో పార్టీ శ్రేణులకు దశా, దిశా నిర్దేశం చేయనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో కార్మిక విభాగం జిల్లా అధ్యక్షుడు పుల్లయ్య, హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు ఉపాధ్యక్షుడు శివ చంద్ర, కార్మిక విభాగం కమలాపురం అసెంబ్లీ అధ్యక్షుడు అశోక్‌రావు పాల్గొన్నారు.

## కళ్లు మూసి తెరిచే వినాయకుని ఉత్సవం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

కడప నగరం వై.జంక్షన్ సమీ పంలోని ఆర్‌వీఎస్ నగర్‌లో ఏర్పాటు చేసిన కళ్లు మూసి తెరిచే వినాయక విగ్రహం వద్ద వినాయక ఉత్సవాలు ఘనంగా జరి గాయి. ఈ సందర్భంగా వినాయక విగ్రహ ఉత్సవ కమిటీ సభ్యులు దినేష్‌రెడ్డి, సుబ్బారెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, భార్గవ్‌రెడ్డి మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ విగ్రహాన్ని ఏర్పాటు చేశామని హైదరాబాదు నుంచి ప్రత్యేకంగా కళ్లు మూయడం, తెరిచే వినాయక విగ్రహాన్ని తెప్పించడం జరిగిందన్నారు.5 రోజుల పాటు ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటల పోటీలు నిర్వహించి బహు మతులు ప్రదానం చేశామన్నారు. దేవునికి 18 కేజీల పెద్ద లడ్డు ఏర్పాటు చేశా మని వేలంలో లడ్డు ప్రసాదాన్ని సొంతం చేసుకున్న వారిని ఘనంగా సన్మా నించారు. అన్నదానం అనంతరం స్వామి విగ్రహ నిమజ్జనం నిర్వహించారు.

## చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే దీక్షలు

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

మాజీ సీఎం నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసన గా సోమవారం కడప నగరంలోని పాత శారదా నిలయం హైస్కూలు పక్కన టీడీపీ కడప ఇన్‌ఛార్జి ఆర్.మాధవీరెడ్డి ఆధ్వర్యంలో తెదేపా ఎన్నారై (కువైట్) విభాగం వారు రిలే నిరాహారదీక్ష చేపట్టారు. వారికి మద్దతుగా ఆర్.శ్రీనివాసరెడ్డి కూడా దీక్షలో పాల్గొన్నారు. కడప నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య టీడీపీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానంలో నిలిచిన నందిత






కడప కార్పొరేషన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

చిత్తూరులో జిల్లా స్థాయిలో జరిగిన పోటీలలో కడపకు చెందిన నంద్యాల నందిత ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే రాష్ట్ర స్థాయిలో గుంటూరులో జరిగిన 400 మీటర్ల పరుగు పందెంలో తృతీయ స్థాయిలో నిలిచి కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది. దీంతో ఆమె తల్లిదండ్రులు ఏ1 నాగరాజుతో పాటు కోచ్ సంతోషం వ్యక్తం చేశారు. తిరుపతిలోని శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతోంది. ఆ కాలేజీ ఛైర్మన్ సినీ నటుడు మోహన్‌బాబు నందితను అభినందించారు.

## అనువర్తిక కళల వర్కుషాపు




కడప సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

అనువర్తిత కళలు అనేది ఆచరణాత్మక వస్తువులను సౌందర్యంగా, ఆహ్లాదకరంగా చేయడానికి ఉపయోగ పడతాయని డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కి టెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్ర నాథ్ రెడ్డి తెలిపారు. డాక్టర్ వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూని వర్సిటీలో అప్లైడ్ ఆర్ట్ 5 రోజుల వర్క్‌షాప్‌కు ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య ఈ.సీ సురేంద్రనాథ్ రెడ్డి, గౌరవ అతిథిగా ఫేమస్ ఆర్టిస్ట్ వై.శేష బ్రహ్మం హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.విద్యార్థుల కోసం ఈ రోజు నుండి 30 వ తేదీ వరకు 5 రోజులపాటు యూనివర్శిటీలో క్యాంపస్ లో ప్రముఖ చిత్రకారులు శేష బ్రహ్మంచే వర్క్ షాప్ నిర్వహించారు. ఇందులో డ్రాయింగ్, స్కెచ్చింగ్‌లో మెళకువలు,వివిధ రకాల చిత్రణా మాధ్యమాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. ఫేమస్ ఆర్టిస్ట్ వై.శేష బ్రహ్మం మాట్లాడుతూ ప్రకృతిని చిత్రకారుడు చూసే దృష్టికోణం భిన్నంగా ఉంటుందని చూసే ప్రతి వస్తువులోనూ ప్రత్యేకతను చూడగలిగి దానికి రంగు లద్ది కెన్వాసు మీద చిత్రంగా మలచగలగడం ఒక్క ఆర్టిస్ట్ కే సొంతం అని అన్నారు.శేష బ్రహ్మంగారు బ్లాక్ అండ్ వైట్ పెన్సిల్ రెండరింగ్ లోని వివిధ పద్ధతులను, షేప్స్, పెరస్పెక్టివ్ డ్రాయింగ్, మోడల్ డ్రాయింగ్, ఫ్రీహేండ్ డ్రాయింగ్, హ్యూమన్ అనాటమీ అంశాలను విద్యార్థులకు ప్రాక్టికల్ గా చేసి చూపించారు. కార్యక్రమంలో అప్లైడ్ ఆర్ట్ అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిగ్రీ ఇన్‌స్టెంట్ ఫలితాలు విడుదల



వైవీయూ సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

యోగి వేమన విశ్వవిద్యాలయం పరిధిలోని డిగ్రీ ఇన్స్టంట్ పరీక్షల ఫలితా లను విశ్వవిద్యాలయ ఉపకులపతి చింతా సుధాకర్ కుల సచివులు ఆచార్యవైపి వెంకటసుబ్బయ్య, పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి తో కలిసి విడుదల చేశారు. సోమవారం తన చాంబర్లో పరీక్ష ఫలితాలు విడుదల సందర్భంగా గణాంకాలను ఉపకులపతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు కళాశాలల అభీష్టం మేరకు ఐదో సెమిస్టర్ అన్ని పేపర్లు పరీక్ష నిర్వహించామన్నారు. అలానే 1,2,3,4 సెమిస్టర్ లలో ప్రతి సెమిస్టర్‌కు ఒక పేపర్ చొప్పున పరీక్షలు జరిపామన్నారు. ఇక్కడ గుర్తించు కోవాల్సిన విషయం ఏమిటంటే పరీక్షలు పూర్తయిన ఐదు రోజుల్లోనే యుద్ధ ప్రాతిపదికన ఫలితాలు ప్రకటించామని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షల విభాగాన్ని అభినందించారు. విద్యార్థులు పీజీ సెట్ కౌన్సిలింగ్ లో పాల్గొనేం దుకు అణువుగా ఫలితాలు వచ్చాయని తెలిపారు. పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఈశ్వర రెడ్డి మాట్లాడుతూ సీబీఎస్ఈ పాట్రన్ లో జరిగిన బి ఏ, బిబిఏ , బీకాం, బీఎస్సీ ఇన్స్టెంట్ పరీక్షలకు 2,986 మంది విద్యార్థుల హాజరుకాగా 2,864 (97 15 శాతం ) మంది ఉత్తీర్ణులయ్యారని వివరించారు. 84 పరీక్ష తప్పారని తెలిపారు. వైస్ ఛాన్సలర్ మార్గదర్శకంలో ప్రణాళిక బద్ధంగా మూల్యాంకనం చేయడం ద్వారా ఐదు రోజుల్లో ఫలితాలు ఇవ్వగలిగామన్నారు. ఫలితాల విడుదల కార్యక్రమం లో సహాయ పరీక్షల నియంత్రణ అధికారి డా. సుమిత్ర పాల్గొన్నారు.

## అధ్యాత్మికతతో కూడిన దేశభక్తిని పెంపొందించుకోవాలి



కడప ఎడ్యుకేషన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ఏకాత్మత మానవతా అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించి అధ్యాత్మికతతో కూడిన దేశభక్తిని పెంపొందించుకోవాలని సూచించిన గొప్ప వ్యక్తి దీన్‌దయాల్ ఉపా ధ్యాయ్ అని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ అన్నారు. దీన్‌దయాల్ జయంతి సందర్భంగా కడపలోని నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్‌లో డీడీయూ జీకేవై పథకంలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో కలిసి నివాళి అర్పించారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ పేరుతో నడుపుతున్న ఈ పథకం ద్వారా తమ లాంటి విద్యార్థులు ఎంతో మంది స్కిల్స్ నేర్చుకొని ఉద్యోగాలు సాధించారన్నారు. స్వదేశీ ఉత్పత్తుల సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం ద్వారానే దేశ ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని భావించిన వ్యక్తి అని ఆయనను కొనియాడారు. దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పిం చారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు సుబ్బరామిరెడ్డి, వారీస్, హారీస్ తదితరులు పాల్గొన్నారు.

## 24 గంటలు ఆన్‌లైన్ సర్వీస్ ప్రారంభం

కడప వైద్యవిభాగం, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



మన డెలివరీ 24ఇంటు7 ఆన్‌లైన్‌ను కడప యువకులు షకీల్ అహ్మద్, అజ్మల్, షఫీక్, ఆసీఫ్ అహ్మద్ సోమవారం ప్రారంభిం చారు. ఈ సందర్భంగా సంఘ సేవ కులు సయ్యద్ సలావుద్దీన్, డా.సొహైల్ అహ్మద్ రిబ్బన్ కట్ చేసి ఈ ఆన్‌లైన్ సర్వీస్‌ను ప్రారంభించారు. కడప ప్రజలు ఈ సేవలను సద్విని యోగం చేసుకోవాలని వారు కోరారు.

## కేసుల పరిష్కారంలో చొరవ చూపండి : ఎస్‌పి

తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె పోలీస్ స్టేషన్‌కు నిరంతరం వచ్చే పలు రకాల కేసుల పరిష్కా రంపై చొరవ చూపాలని అన్నమయ్య జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సూచించారు. సోమవారం సాయంత్రం ఆయన తంబళ్లపల్లె పోలీసు స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. స్టేషన్‌లోని పలు రికార్డులను పరిశీలించారు. నిత్యం మారుమూల గ్రామాలలో పర్యటించి ప్రజలతో మమేకమై శాంతి భద్రతల విషయంలో చొరవ చూపాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలు, పాత నేరస్థులు, రౌడీషీటర్లపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కల పెంపకంపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సీఐ శివాంజనేయులు,ఎస్సై లోకేష్‌రెడ్డి, ఏఎస్సై రెడ్డప్ప నాయక్, హెడ్ కానిస్టేబుళ్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మేరామిట్టి..మేరాదేశ్‌కు మట్టిసేకరణ

పెద్దమండ్యం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త



మేరామిట్టి..మేరాదేశ్‌కు మండలంలోని 15పంచాయితీలలో సోమ వారం మేరా మిట్టి.. మేరా దేశ్‌కు మట్టి సేకరిస్తున్నట్లు ఎంపి డివో శ్రీధర్ తెలిపారు. బండమీద పల్లె,సిద్దవరం పంచాయితీలలో మట్టిని సేకరించడం జరిగిం దన్నా రు. భారత దేశం పేరు మార్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. పాఠ శాల విద్యా ర్థులు, మోడల్ కళాశాల విద్యార్థులు ప్లకార్డులు చేతపట్టి బస్టాండ్, పురవీధుల గుండా తిరుగుతూ మేరాదేశ్‌భారత్ మహాన్‌హైఅంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ప్రతి పంచాయతి నుండి మట్టిని సేకరించి డిల్లీకి పంపనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచులు బయ్యారెడ్డి, సాంబశివారెడ్డి, చాంద్‌బాషా, రెడ్డెప్పరెడ్డి కార్య దర్శులు సైలజా, సచివాలయం సిబ్బంది, ప్రిన్సిపాల్ ఆంజనేయులు పాల్గొన్నారు.

## పెద్దమండ్యం పిఎస్ తనిఖీ చేసిన ఎస్పి క్రిష్ణారావ్

పెద్దమండ్యం సెప్టెంబర్ 25 ప్రభాతవార్త

ఇటీవల కొత్తగా బాధ్యతలు చేపట్టిన అన్నమయ్య జిల్లా ఎస్పీ బిక్రిష్ణా రావు సోమవారం పెద్దమండ్యం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. మండలం లో ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృపి వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై ప్రత్యేకదృష్టిపెట్టాలని లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కేసులపై విచారించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## 14వ రోజుకు చేరిన టిడిపి నిరసన దీక్షలు



ప్రొద్దుటూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్ర మ అరెస్టుకు నిరసనగా ప్రొద్దు టూ రు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ డా. జి. వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్షలు 14వ రోజుకు చేరుకున్నాయి గోధిన సుబ్బమ్మ 34 వార్డు జింకా భాగ్యలక్ష్మి, 31 వార్డు జింకా లక్ష్మిదేవి, 39వ వార్డు సామ ఉమాదేవి, 5వ వార్డు చెన్నా సుబ్బలక్ష్మి, 5వ వార్డు భీమరాజు సుశీల, వరద శేషమ్మకు మద్దతుగా పొద్దుటూరు మండల కన్వీనర్ బోడెల బాబుల్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జబీవుల్లా, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్,14వ వార్డు మస్తాన్ గోలే, మధుబాబు దేవాంగ సాధికార కమిటీ సభ్యులు అంపావతి నాగ సుబ్బరాయుడు, నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఎర్రనీళ్ల కుంట చెరువుకు పడిన గండికి మరమ్మతు

మైదుకూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



మైదుకూరు మండలం తువ్వపల్లి గ్రామపంచాయతీలోని యర్ర నీల్ల కుంట దగ్గర ఆదివారం రాత్రి పడిన భారీ వర్షానికి అడవి ప్రాంతంలో నుంచి కొండ వంక బాగా ప్రవహించింది. దాని వలన యర్రనిల్ల కుంట చెరువుకి వెళ్లే నీరు మధ్యలో గండిపడి పక్కకెళ్లడం జరుగుతుంది, దీనిని గమ నించిన రైతులు వైస్ చైర్మన్ ఊటుకూరు రఘురామిరెడ్డికి తెలుపుగా ఆయన ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి సూచన మేరకు నీటిని జెసిబి పెట్టి నీళ్లు చెరువుకు యర్రనిల్లకుంటకు మళ్ళించడం జరిగినది. చెరువుకు మల్లించడం వలన తూవ్వపల్లి గ్రామపంచయతి రైతులు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నీరు చెరువు నిండడం వలన చుట్టుపక్కల 16 పల్లెలకు భూగర్భ జలాలు పెరుగుతాయి. కార్యక్రమంలో వైసీపీ కార్యకర్తలు ముత్యాల ఎల్లారెడ్డి రామ్ శివారెడ్డి తువ్వపల్లి సర్పంచ్ ప్రజలు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీల నిరసన



ప్రొద్దుటూరు అర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

అంగన్వాడీల చలో విజయవాడ అరెస్టుపై ప్రొద్దుటూరు తాసిల్దార్ కార్యా లయం వద్ద సోమవారం చేపట్టారు. అంగన్వాడీలు ఆందోళన అనంత రము సిఐటియు జిల్లా కార్యదర్శి సత్యనారాయణ ధర్నాను ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము అంగన్వాడీ సమస్యల పరిష్కరించకుండా వారిపై పోలీసులను అడ్డం పెట్టుకొని ఆందోళనలు చేయకుండా అరెస్టు చేయించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ పోలీసులను అరాచకాలు చేసే వారిపై అక్రమాలు చేసే వారిపై భూకబ్జాలకు ఇసుక దోపిడీ చేసేవారిపై ఉపయోగిం చాలన్నారు. వారు అడుగుతున్న న్యాయమైన కోరికలను పరిష్క రించాల్సింది పోయి రాష్ట్రవ్యాప్తంగా అంగన్వాడీలను ఎక్కడపడితే అక్కడ పోలీస్ స్టేషన్లకు తీసుకుపోయి అరెస్టు చేయడం మంచి పద్ధతి కాదని కార్మికు లతో పెట్టుకున్న ప్రభుత్వాలు ఎక్కడ బ్రతికిబట్ట కట్టలేదని హెచ్చరించారు. మమ్మల్ని ఆందో ళన చేయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని ఇంటికే పరిమితం చేస్తే ఆరు నెలల తర్వాత ఈ అంగన్వాడీలే నిన్ను మీ ప్రభుత్వాన్ని ఇంటికి పరిమితం చేస్తామని హెచ్చరించారు. కాబట్టి మేము అడుగుతున్నది సుప్రీంకోర్టు ఆధా రంగా 26000 వేతనాలు ఇవ్వాలని కూరగాయల బిల్లులు పెంచాలని సెంటర్ బాడుగలు పెంచాలని విజయవాడఅసెంబ్లీ వద్ద ఆందోళనకు వెళ్తుంటే వెళ్లకుండా మహిళలని చూడకుండా అంగన్వాడి టీచర్ల భర్తలను కూడా స్టేష న్కు తీసుకుపోవడం మంచి పద్ధతి కాదని మీరు తయారు చేసి అమ్ము తున్న మధ్యలో వాటాలు అడగడం లేదు మేము ఓట్లు వేసి అధికారం కల్పిస్తే ఈ రకంగా మాపై దాడులు చేయడము ఎంతవరకు సమంజసమని ఇప్ప టికైనా నీ వైఖరి మార్చుకొని మేము అడుగుతున్న వేతనాలను పెంచాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ధర్నాలో అంగన్వాడీ టీచర్లు సుబ్బలక్ష్మి, సునీత, నాగలక్ష్మి, రాజీ, సువార్తమ్మ, నాగవేణి, నాగేశ్వరి, రామసుబ్బమ్మ అంగన్వాడీ వర్కర్లు ఆయాలు పాల్గొన్నారు.

## సర్పంచ్‌తో పాటు 50 కుటుంబాలు టిడిపిలో చేరిక

మైదుకూరు సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

మైదుకూరు మండలం శివపురం గ్రామపంచాయతీ సర్పంచ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొండా భాస్కర్ రెడ్డి తో పాటు మరో 50 కుటుం బాలు వైసీపీని విడి సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపి పార్టీలో చేరారు, ఆయనను టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులురెడ్డి, పార్లమెంట్ అధ్యక్షుడు మల్లెల లింగా రెడ్డి, నియోజకవర్గం టిడిపి ఇన్చార్జి పుట్ట సుధాకర్ యాదవ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, అనంతరము భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ ప్రవేశపెట్టిన పథకాలకు ఆకర్షితుడనై తెలుగుదేశం పార్టీలో చేరు తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో బీసీ సంఘం అధ్యక్షుడు పుట్టా ప్రభాకర్ యాదవ్, మిల్లు శ్రీను, ధనపాల జగన్, ధనపాల రవి టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,

## ఉద్యోగులతో పెట్టుకున్న వారి అధ్యాయలు ముగిశాయి

### ఒంటేరు శ్రీనివాసులరెడ్డి

ప్రొద్దుటూరుఅర్బన్ సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

ఉద్యోగులను వేధిస్తూ వారితో పెట్టుకున్న వారి అధ్యాయాలే ముగిశాయని ఇకనైనా వారికి వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకోవడం మానుకోవాలని ఉపా ధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఓపిఎస్ అనేది ఒక ముగిసిన అధ్యాయమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ రావు చెప్పడం చాలా దారుణం అన్నారు. ఎన్నికల సమయంలో సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేస్తామని ఉద్యోగులను నమ్మించి అధికారంలోకి వచ్చిన తర్వాత జిపిఎస్ అనే గ్యారంటీ లేని పింఛన్ పథకం తీసుకువచ్చి ఉద్యోగులను వంచించారన్నారు. సిపిఎస్ రద్దు చేయడం చేతకాకపోతే అలాగే వదిలేయాలి కానీ దేశంలో ఎక్కడా లేనటువంటి జి పి ఎస్ అనే గోల్మాల్ పెన్షన్ పథకాన్ని ఉద్యోగులపై బలవంతంగా రుద్దితే ఎలా అని ప్రశ్నించారు. ఓపిఎస్ ఉద్యమం ప్రారంభమైన ఆంధ్రప్రదేశ్ ను స్ఫూర్తిగా తీసుకొని ఎన్నో రాష్ట్రాల్లో ఉద్యోగులు ఉద్యమాలు చేసి ఓపిఎస్ సాధించారని చెప్పారు. మరెన్నో రాష్ట్రాలు ఉద్యోగుల అభీష్టం మేరకు సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేశాయన్నారు. ఉద్యోగు లను అనునిత్యం వేధిస్తూ వారికి దక్కాల్సిన ఆర్థిక ప్రయోజనాలను దూరం చేస్తూ వారిపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. గతంలో ఉద్యోగు లతో పెట్టుకున్న ప్రభుత్వం పరిస్థితి ఏమయిందో రాష్ట్ర ప్రజలందరికి తెలు సని, ప్రస్తుతం కూడా ఉద్యోగుల ఓట్లతోనే ఎన్నికల్లో గెలిచిన ప్రభుత్వం వారికి వ్యతిరేకంగా వ్యవహరించడం పట్ల తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు అన్నారు. ప్రభుత్వం ఉద్యోగులపై ఎన్ని వత్తిళ్లు తెచ్చిన వారి పోరాటాలు ఆగవని, ఫామిలీ పెన్షన్ , గ్రాట్యుటీలు సాధించిన స్ఫూర్తితో వచ్చే కొత్త ప్రభు త్వంలోనైనా ఓపిఎస్ తప్పక సాధిస్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

ఖాజీపేట సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ఖాజీపేట మండలం పుష్పగిరి కొండపై స్వయంభూగా వెలసిన పుష్పాచ లేశ్వర స్వామి దేవస్థానం నందు శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులుగా అంబాబత్తుల అండ కొండ రాముడు, పిఎన్ అశ్విని ప్రధాన కార్యదర్శిగా స్వయంభు శ్రీపుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం నందు (నడి గట్టు దేవాలయము) ప్రమాణ స్వీకారం చేశారు. జనరల్ బాడీ మెంబర్స్ గా కిషోర్ యాదవ్ , వెంకట సాయి, జింఖా శశికాంత్, రాజశేఖర్ ,సోమశేఖర్, మదనపల్లి మహేంద్ర ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. అలాగే స్వయం భు శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానం (నడిగట్టు దేవాలయం) కు సెక్యూరిటీ గార్డుగా బిట్టి బాలస్వామి గారిని ట్రస్టు అధ్యక్షులు నియమించి నియామక పత్రం అందజేశారు ఆయన చేత ప్రమాణస్వీకారం కూడా చేయించారు. తదనా నంతరం సనాతన ధర్మ పరిరక్షణ కోసం, పురాతన దేవాలయాల పరి రక్షణ కోసం చేతల్లో చేసి చూపిస్తున్న సంస్థ శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ స్వయంభూ శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానంతో పాటు ట్రస్టు దృష్టికి వచ్చిన ప్రతి ఒక్క పురాతన దేవాలయాన్ని జీర్ణోదరణ చేసి చూపిస్తాము అనడానికి ట్రస్టు వారి ఆధ్వర్యంలో, కార్యనిర్వహణలో నడుస్తున్న స్వయంభు శ్రీ పుష్పాచలేశ్వర స్వామి దేవస్థానమే (నడిగట్టు దేవాలయము) ఒక నిదర్శనం. మార్చి 2023నాడు కొన్ని దశాబ్దాల కాలం నుంచి ఆగిపోయిన పుష్ప గిరి గిరి ప్రదక్షణ పునః ప్రారంభించి గిరి ప్రదక్షిణకు కావలసిన రోడ్డు మార్గాన్ని ఏర్పా టు చేసిన సంస్థ శ్రీరామరాజ్యం హిందుత్వ చైతన్య వేదిక ట్రస్ట్ అని అండ కొండ రాముడు అన్నారు

## గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన

ప్రొద్దుటూరుఅర్బన్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



ప్రొద్దుటూరు మండలంలోని రామేశ్వరం సెక్టారులోని వసంత పేట అంగ న్వాడి కేంద్రంలో సోమ వారం పోషన సంబరాలను నిర్వ హించారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి 30వ తేదీ వరకు ఈ కార్య క్రమం జరుగుతుందని సెక్టర్ సూపర్వైజర్ తెలిపారు. గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు తప్పనిసరిగా పౌష్టికాహారం అరించాలని సూచించారు. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి గర్భవతి, బాలింతకు వైయస్సార్ కిట్టు మరియు బియ్యం, కంది బేడలు, ఆయిల్ ప్యాకెట్లు,గుడ్లు, పాలు 10 రకాల పౌష్టికాహారాన్ని ప్రభుత్వఅంగన్ వాడి సెంటరు ద్వారా ప్రభుత్వం పంపిణీ చేస్తుందన్నారు. వాటితోపాటు ఆకుకూరలు, కూరగాయలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సూపెర్వైజర్ , జీఎంస్క అంగన్ వాడి టీచర్లు పాల్గొన్నారు.

## జిల్లా బాస్కెట్‌బాల్ పురుషుల జట్టుకు కెఎస్ఆర్ఎం విద్యార్థులు ఎంపిక

కడప సెప్టెంబర్ 25, ప్రభాతవార్త



పశ్చిమ గోదావరి జిల్లా(మార్టేరు)లో ఈ నెల 29 నుండి అక్టోబర్ 02 వ తేదీ వరకూ జరగనున్న 9 వ ఛాంపియన్ షిప్ బాస్కెట్ బాల్ పోటీలకు కడప జిల్లా బాస్కెట్ బాల్ క్రీడా ప్రాంగ ణంలో జరిగిన ఎంపికలకు వైఎస్ అర్ జిల్లా జట్టు తరపున తమ కళాశాలలో బీ టెక్ తృతీయ సంవత్సరం చదు వుతున్న విద్యార్థులు ఈడిగ సూర్య ప్రకాష్ (సి.ఎస్.ఈ), గరిగేని హరి కృష్ణ (ఈ. ఈ.ఈ) ఎంపికైనట్లు కళాశాల ప్రదానాచార్యులు డాక్టర్ వి. ఎస్ ఎస్ మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలమేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) ఎంపికైన విద్యార్థులను ఉద్దశించి చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలు పుతూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావాలని ఆకాంక్షించాలని పేర్కొ న్నారు. కార్యమంలో కళాశాల అడ్మనిస్ట్రేటివ్ మేనేజర్ శ్రీ పీ.ప్రేమ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ వంశీ నాయక్, శ్రీ నారాయణ పాల్గొన్నారు.

## 29న విజయవాడలో జరుగు మహాధర్నా జయప్రదం చేయండి



బ్రహ్మంగారిమఠం సెప్టెంబర్ 25, ప్రభాతవార్త

దళితులకు సామాజికన్యాయం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం, ఆధ్వర్యంలో ఈనెల29న,విజయవాడ ధర్నాచౌక్ దగ్గర చేపట్టిన మహాధర్నా ను జయప్రదం చేయాలంటూ వ్యవసాయ కార్మిక సంఘం బి.మఠం మండల కమిటీఆధ్వర్యంలో సుందరయ్య భవన్ గోడ పత్రాలు విడుదల చేశారు, ఈ సందర్భంగా సంఘం జిల్లా కమిటీ సభ్యులు గోవింద్ మాట్లా డుతూ సబ్ ప్లాన్ చట్టాన్ని పటిష్టంగా అమలు జరపాలి,కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులు అమలుజరపాలి, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫార్సులు అమలు జరపాలి, అసైన్డ్ చట్ట సవరణ ఉపసంహరించుకోవాలి మిగులు భూ ములు పేదలకు పచాలి, డప్పు చర్మకారులకు 5000పింఛన్ పెంచాలి, దళిత గిరిజనలకు 200యూనిట్ల ఉచిత విద్యుత్‌ను 300యూనిట్లకు పెంచాలి, ఎస్సీ ఎస్టీ.అత్యాచార నిరోధక చట్టాన్ని నీరుగార్చే 41 రద్దుచేయాలని నిర్వహించే మహాధర్నా నుజయప్రద చేయాలని వారుకొరారు, కార్యక్రమంలో సంఘం నాయకులు ఆంజనేయులు, శ్రీనివాసులు, నరసింహులు పాల్గొన్నారు

## కలికిరిలో ఘనంగా అమృత కలశ యాత్ర విజయవంతం



కలికిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

కలికిరి మండల కేంద్రంలోని కలికిరి పంచాయతీలో స్థానిక సర్పంచ్ రెడ్డివారిప్రతాప్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అమృత కలశ యాత్ర విజయవంతమైంది. ఈ యాత్ర సందర్భంగా మట్టిని సేకరించి ఆ మట్టిని కలశంలో ఉంచి ఆ కలశాన్ని కలికిరి పంచాయతీ కార్యాలయం నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు మంగళ వాయిద్యాలతో ర్యాలీగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో గంగయ్య పర్యవేక్షణలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేంపల్లె నూర్జహాన్, జడ్పీటీసీ పద్మజా లోకవర్ధన్, ఐటీబీపీ ఇన్‌స్పెక్టర్ వై.వి.రెడ్డి, కలికిరి పంచాయతీ, సచివాలయ సిబ్బంది, గుట్టపాలెం సర్పంచ్ ఆర్.వెంకటరెడ్డి, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, ఎంపీడీవో కార్యాలయం ఈవోఆర్డీ పరశురాం, ఉపాధి హామీ పథకం టీఏ మనోహర్, ఫీల్డ్ అసిస్టెంట్ జయశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించకపోతే చర్యలు తప్పవు

– సీఐ సురేష్‌కుమార్



కలికిరి, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవని వాల్మీకిపురం సీఐ సురేష్‌కుమార్ వాహనదారులకు సూచించారు. సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై ఎస్సై ఎస్.కె.రహీముల్లా ఆధ్వర్యంలో వాహనదారులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వాల్మీకిపురం సీఐ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడిపే సమయంలో తప్పకుండా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే 40 కి.మీ కంటే వేగంగా వాహనాలు నడపరాదన్నారు. ప్రమాదాలు అతి వేగంగా వాహనాలు నడపడం వల్లే జరుగుతున్నాయన్నారు. ప్రతి వాహనదారుడు ఖచ్చితంగా లైసెన్స్, వాహనాల రికార్డులు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలన్నారు.కార్యక్రమంలో ఏఎస్సై మధుసూదనాచారి, వాహనదారులు పాల్గొన్నారు.

## జగనన్న పక్కా గృహాల నిర్మాణాలు భేష్

– హౌసింగ్ ఈఈ పి.వెంకట దాసు



తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో జరుగుతున్న జగనన్న లే అవుట్‌లో లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణాలు బాగున్నాయని హౌసింగ్ ఈఈ వెంకట దాసు కొనియాడారు. సోమవారం సాయంత్రం ఆయన డీఈ శ్రీహరితో కలిసి ఇట్నేనివారిపల్లి మోడల్ స్కూల్ జగనన్న లే అవుట్లలోని ఇళ్ల నిర్మాణాలను తనిఖీ చేశారు. కాలనీలో విద్యుత్తు సౌకర్యం ఏర్పాట్లపై హర్షం వ్యక్తం చేస్తూ త్వరలో మురికినీటి కాలువలు, తాగునీటి పైపులైను, రోడ్ల నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. తంబళ్లపల్లె మండలం జగనన్న లేఅవుట్లు, వ్యక్తిగతంగా ఇళ్ల వద్ద నిర్మించుకుంటున్న లబ్ధిదారుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఆశయ సాధనకు అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో సహకరించాలని సూచించారు. ఆయన వెంట హౌసింగ్ ఏఈ సుజాత, చక్రపాణిరెడ్డి, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు శేషు, హిమబిందు, కంప్యూటర్ ఆపరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డి, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టలకు నిరసనగా రోడ్డెక్కిన అంగన్‌వాడీ కార్యకర్తలు



మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం కోసం విజయవాడలో తలపెట్టిన మహాధర్మను ప్రభుత్వం అణివేయటానికి యత్నించటంతో అంగన్‌వాడీ కార్యకర్తలు రోడ్డెక్కి నిరసనకు దిగారు. సోమవారం సబ్‌కలెక్టర్ కార్యాలయం ఎదుట రాస్తారోకో, దర్మా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించటంలో విఫలమైన ప్రభుత్వం అక్రమ అరెస్టలు చేయటం సిగ్గుచేటన్నారు. అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించటం, వేతనాలు పెంచటం, పదోన్నతులు ఇవ్వటం వంటి సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదని హెచ్చరించారు. మదనపల్లె – చిత్తూరు జాతీయ రహదారిపై గంటకు పైగా ధర్నా చేయటంతో ట్రాఫిక్ స్థంభించింది. దీంతో డిఎస్పీ కేశప్ప, సిఐ మహబూబ్‌బాషా, ట్రాఫిక్ సిఐ సుధాకర్‌లు సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్దకు చేరుకుని ఆందోళన చేస్తున్న వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

## ఆజాదీకా అమత మహోత్సవ కార్యక్రమం

కేవి.పల్లె, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః



కేజీబీవీ, వగళ్ల పాఠశాలో అమత మహోత్సవ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్య సంగ్రామంలో పాల్గొన్న వీరులను స్మరించుకుని విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించే లక్ష్యంతో మేరీ మట్టి మేర దేశ్ కార్యక్రమాన్ని పాఠశాలలో నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఒక కళశంలో విద్యార్థులు చేత ప్రిన్సిపాల్ శ్రావణి, ఉపాధ్యాయ బందం ఎస్ఎంసీ సభ్యులు ఇతర సమాజ సభ్యులు చేత గుప్పెడు మట్టిని కలశంలో వేయించి ర్యాలీ నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధుల నినాదాలు చేస్తూ పాఠశాల ఆవరనంలో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల స్వాతంత్ర్య సమరయోధులు వేషధారణలతో పాల్గొన్నారు.

## రెడ్డికమ్యూనిటీ బలోపేతానికి కృషి చేయండి

రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రరెడ్డి



మదనపల్లెక్రైం, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

రెడ్డికమ్యూనిటీ బలోపేతానికి కృషి చేయాలని రెడ్డి కమ్యూనిటీ డెవలెప్‌మెంట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రరెడ్డి సూచించారు. సోమవవారం మదనపల్లెకు చేరుకున్న ఆయన్ను మదనపల్లె రెడ్డి కమ్యూనిటీ నాయకులు శ్రీధర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, వెంకట్రమణారెడ్డి, హనుమంతురెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, పద్మప్రియారెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. తనను కలిసిన నాయకులకు పలుసూచనలు చేశారు. మదనపల్లెలో రెడ్డి కమ్యూనిటీలో వున్న సమస్యలను ఆరా తీశారు. అనంతరం మధుకర్‌రెడ్డి, హనుమంతురెడ్డిలు మాట్లాడుతూ మదనపల్లె రెడ్డి కమ్యూనిటీ సభ్యులకు ఎటువంటి సమస్యలు వున్న తన దృష్టి తీసుకురావాలని సురేంద్రరెడ్డి సూచించటం జరిగిందన్నారు. రాష్ట్ర అధ్యక్షులు సురేంద్రరెడ్డి సూచన మేరకు కమ్యూనిటీ బలోపేతంకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో నైపుణ్య సదస్సు

మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :



ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బెంగళూరుకు చెందిన మకారేట్ సంస్థ నైపుణ్యసదస్సు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సతీష్‌బాబు తెలిపారు. రెండవ రోజు సమావేశంకు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మకారేట్ డైరెక్టర్ వరప్రసాద్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు డేటా యాక్సిస్ ఆఫ్ ఇండస్ట్రియల్ మల్టీఫంక్షన్ మీటర్ యాజింగ్‌స్కాడ్ నందు శిక్షణ ఇవ్వటం జరిగిందన్నారు. అలాగే హార్డ్‌వేర్ టెక్నాలజీపై అవగాహన కల్పించటం జరిగిందన్నారు. దీని ద్వారా విద్యార్థుల్లో నైపుణ్యం పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు వరప్రసాద్, వేణుగోపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జలదిగ్బంధంలో హౌసింగ్ కార్యాలయం

వాల్మీకిపురం, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః



సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో వర్షపు నీరు వచ్చి చేరింది. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో వర్షపు నీరు వచ్చి చేరింది. మండల పరిషత్తు కార్యాలయం ఆవరణంలో వర్షపు నీరు వచ్చి చేరింది. మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలోని హౌసింగ్ కార్యాలయం చుట్టూ వర్షపు నీరు భారీగా చేరింది. దీంతో కార్యాలయ ప్రాంగణం మొత్తం వర్షను నీరు చేరడంతో ప్రభుత్వ సేవల కోసం వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు పడ్డారు. సేవలు కోసం లోనికి పోలేని పరిస్థితి ఏర్పడింది.

## భారీ వర్షానికి తెగిన కనికల ఒడ్డు జలాశయం

తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలం దిగువపాలెం పంచాయతీలోని సాగునీటి వనరు కనికల ఒడ్డు జలాశయం గత రాత్రి కురిసిన భారీ వర్షానికి నీటి ప్రవాహం ఎక్కువై కనికల ఒడ్డు జలాశయం తెగిపోయి నీరు వృథా అవుతోందని సర్పంచ్ బాబురెడ్డి విలేకరులకు తెలిపారు. ఈ కనికల ఒడ్డుకు మర్రికుంట, ఎగువకుంట, అటవీ ప్రాంతాల నుంచి భారీగా నీరు తరలి ఈ ఒడ్డు తెగిపోయినట్లు తెలిపారు. సుమారు 800 ఎకరాలకు పైగా పంట సాగుతో పాటు దిగువపాలెం గ్రామానికి తాగునీరు సౌకర్యం పుష్కలంగా ఉంటుందని తెలిపారు. కనికల ఒడ్డు పునిర్నార్మాణం చేపట్టి సాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు సర్పంచ్ బాబురెడ్డి విలేకరులకు తెలిపారు.

## నేడు పీలేరులో డయల్ యువర్ డీఎం

పీలేరు,సెప్టెంబరు 25 ప్రభాతవార్తః

పీలేరు ఆర్టీసీ డిపో పరిధిలో ఆర్టీసీ సంస్థ సేవలపై మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం బండ్లకుమార్ సోమవార తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పీలేరు ఆర్టీసీ డిపో కు సంబంధించి బస్సు సేవలుపై ప్రయానికులు దయల్‌యువర్ డీఎం ద్వారా తెలియపరచవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా ప్రయాణికులు ఆర్టీసీ సేవలో ఏవైనా లోపాలు, సేవలను మరింత మెరుగుపరిచేందుకు సలహాలు, సూచనలు ఇవ్వవచ్చునన్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఈకార్యక్రమం ఉంటుందని డీఎం నెంబరు 9959225679 ద్వారా తమ అభిప్రాయాలను తెలియపర్చాలని కోరారు.

## చంద్రబాబు కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధం

టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వేణుగోపాల్

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త



తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు కోసం ఎంతటి త్యాగానికైనా పార్టీశ్రేణులు సిద్ధమని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.వేణుగోపాల్ పేర్కొన్నారు. సోమవారం 13వ రోజు నిరాహారదీక్ష శిబిరంలో ఆయన మాట్లాడుతూ ఎటువంటి తప్పు చేయని తెలుగుదేశంపార్టీ అధినేతను అరెస్టకు ముందుకు కనీసం ఎఫ్ఐఆర్ పేరు కూడా లేకుండా అప్పటికప్పుడు చేర్చి జగన్‌సర్కార్ కుట్రపన్నిందన్నారు. 14 ఏళ్ల సుధీర్ఘ పాలన అందించిన ఒక ప్రజా నాయకుడిని అక్రమంగా సిఐడి అధికారులు ముఖ్యమంత్రి జగన్‌కు తొత్తులుగా మారి అరాచకంగా ప్రవర్తించారని పేర్కొన్నారు. బాబాయిని గొడ్డలితో నరికిన హంతకులు జనాల్లో తిరుగుతుంటే రా ష్ట్రంలో వేలాదిమందికి సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సృష్టించిన రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి వ్యవస్థలో అక్రమాలు జరిగాయని చెప్పడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా జగన్ వైఖరి మార్చుకోకపోతే మూల్యం చెల్లించుకోవాల్సి ఖాయమని మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరదయ్యగారిపల్లె, బ్రాహ్మణపల్లె, కూచివారిపల్లె నేతలు పాల్గొన్నారు. సీనియర్ నేత మాలేపాటి రామక్రిష్ణయ్యనాయుడు, అమ్మినేని వెంకటయ్య, కొండయ్యనాయుడు, బాపనయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంయూ జిల్లా కార్యదర్శిగా పీఎస్ఎం రాజు



పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః

ఏపీఎస్ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనియన్ జిల్లా కార్యదర్శిగా పీఎస్ఎం రాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం రాయచోటిలో స్థానిక ఆర్ఎం కార్యాలయంలో నూతన పరిచయ కార్యక్రమం నిర్వహించారు. గతంలో పీలేరు డిపో ఎన్ఎంయూ సెక్రటరీగా కొన్ని సంవత్సరాలు పాటు కార్మికులకు సేవలు అందించారు. ఆసేవలకు గుర్తింపుగా ఎన్ఎంయూ రాష్ట్ర కమిటీ జిల్లా కార్యదర్శిగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా రాజు మాట్లాడుతూ జిల్లాలో ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూ నాయకులు డిపో ప్రెసిడెంట్ సీవీ.రమణ, ఉమ్మడి జిల్లాల అసిస్టెంట్ కార్యదర్శి వీపి.నాయుడు, బీఆర్‌బీ నాయక్, మహేశ్వర,శేఖర్, టీవీ.రమణ, నాగరాజ, కేఎస్.మణ్యం, లోకేష్, సహదేవ, రాధారాణి, భారతి, జయంతి, ప్రమీళ,రమాదేవి, లలితకుమారి, జయంతి, నాగరత్నమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు



మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

జనసంఘ వ్యవస్థాపకులు దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలను బిజెవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి అనంద్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం బిజెపి కార్యాలయంలో దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బండి ఆనంద్ మాట్లాడుతూ దేశం కోసం పనిచేయాలనే లక్ష్యంతో ఉద్యోగానికి రాజీనామా చేసిన గొప్ప సంస్కర్త దీన్‌దయాల్ ఉపాధ్యాయ అని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకుని దేశం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జర్మన్‌రాజు, కిరణ్, బాలకృష్ణ, రెడ్డిశేఖర్, కృపానంద, మల్లీనాయక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాషువా స్మారక జీవిత సాఫల్యం పురస్కారం అందుకున్న ఖాదర్‌బాషా



పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః

గుర్రం జాషువా స్మారక జీవిత సాఫల్య జాతీయ పురస్కారాన్ని పీలేరుకు చెందిన అంతర్జాతీయ బహుబాషా రంగ స్థల టీవీ, సినిమా కళాకారులు ఆల్‌ది బెస్టు ఖాదర్‌బాషా షేక్ అందుకున్నారు. ఈపురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం హైదరాబాదులోని తెలంగాణ సరస్వత భవనంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజనమ్మ ఆధ్వర్యంలో జరిగింది. ఈసందర్భంగా కావడి యల్లయ్య రచించిన జవరాలు, సాల్వేషన్ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమం చేశారు. ఈకార్యక్రమంలో అభిలాష హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు డాక్టర్ సరోజినమ్మ, గుర్రం జాషువా మనవడు సందేశ్ ప్రముఖ సినీ కమెడియన్ సుదర్శన్, సినీ నటి ఫైజాజాన్ మరో సినీ నటి కుక్క పద్మ, బస్టాఫ్ సినిమా కోటేశ్వరరావు, రచయిత ,దర్శకులు కరుణాకర్, విజయచిత్ర, పత్రిక సంపాదకులు విజయ్ జవరాలు సాల్వేషన్ పుస్తకాల రచయిత కావడి ఎల్లయ్య, అడ్వకేట్ అడ్వయిజర్ శ్రీరామ్, సింగరేణి ఉద్యోగి డాక్టర్ కొండ సతీష్, యాంకర్ సింగర్ రజని పాల్గొన్నారు.

## విజయవాడకు వెళుతున్న అంగన్వాడిలను అడ్డుకోవడం అరాచకం

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

న్యాయమైన తమ డిమాండ్లను నెరవేర్చుకునేందుకు అంగన్వాడి వర్కర్‌లు చలో విజయవాడ కార్యక్రమానికి తరలివెళుతుంటే ఎక్కడికక్కడే అడ్డుకుని అనాగరికంగా మహిళల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరు ప్రజాస్వామ్యంలో మాయని మచ్చ అని సిఐటియు జిల్లా ఉపాధ్ యక్షులు సి.రవికుమార్ ధ్వజమెత్తారు. స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట అంగన్వాడి వర్కర్‌లు పోలీసుల తీరు పట్ల ప్రభుత్వ అనచివేత వైఖరి పట్ల నిరసన వ్యక్తం చేస్తూ నినాదాలు చేశారు. ప్రభుత్వం కార్మికుల హక్కులు కాలరాసేలా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. తామేమి గొంతెమ్మ కోర్కెలు కోరలేదని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు, ఎంపిలకు నెలకు వేల రూపాయలు వేతనాలు, అలవెన్స్‌లు పెంచిన ప్రభుత్వం కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తే ఉద్యమాన్ని అణగదొక్కాలని చూడడం సిగ్గుచేటు అన్నారు. ఇకనైనా నిరంకుశవైఖరి విడనాడి అంగన్వాడి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎం.విజయమ్మ, ఎం.ఈశ్వరమ్మ, శివరంజని, అమరావతి, ఇందిరమ్మ, సునీత, వనిత పాల్గొన్నారు.

## 12వ రోజు కొనసాగిన టిడిపి రిలే నిరాహారదీక్ష



మదనపల్లె, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :

మదనపల్లె టిడిపి ఇన్‌చార్జ్ దొమ్మలపాటి రమేష్ అధ్వర్యంలో కొనసాగుతున్న రిలేనిరాహారదీక్షలు సోమవారం 12వ రోజు కొనసాగాయి, ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ 40 సంవత్సరాల రాజకీయ అనుభవం కల్గిన టిడిపి అధినేత చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్ట్ చేయటం తగదన్నారు. అధికార వైసిపి పార్టీ పాలను పక్కన బెట్టి కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు ఇచ్చేందుకు 3300 కోట్లతో సీమన్ సంస్థ, డిజైన్‌టెక్‌లతో ఒప్పందం చేసుకుని ఎంతో మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించన ఘనత చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం సీమన్‌సంస్థ 3300 కోట్లు చెల్లించగా, ప్రభుత్వ వాటాగా 370 కోట్లు మాత్రమే చెల్లించటం జరిగిందన్నారు. దీన్ని తప్పుబడుతూ చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్ట్ చేసి జైల్లో పెట్టడం సిగ్గుచేటన్నారు. చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా త్వరలోనే జైలు నుంచి బయటకు వస్తారని విశ్వాసం వ్యక్తం చేశారు. కార్యక్రమంలలో దొమ్మలపాటి యశస్విరాజ్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వామపక్షాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆఫీస్ ముందు ధర్నా జయప్రదం చేయండి



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

వామపక్షాల ఆధ్వర్యంలో ఈనెల 27వ తేదీన కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఎం పార్టీ కార్యదర్శి వర్గ సభ్యులు పి.చాంద్‌బాషా, సీపీఐ పార్టీ సహాయ కార్యదర్శి నరసింహులు తెలిపారు. సోమవారం సీపీఎం పార్టీ కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో పౌరుల ప్రాథమిక హక్కుల్ని వైసీపీ ప్రభుత్వం హరిస్తుంటే అధికారులు వంత పాడుతున్నారని ఆరోపించారు. గడిచిన బాబు పాలనపై రంధ్రాన్వేషణ చేస్తున్న వైసీపీ ప్రభుత్వం ప్రజా ప్రాతినిధ్య చట్టాన్ని ఉల్లంఘించి రాష్ట్ర ప్రతిపక్ష నాయకుడు అరెస్టు చేసిన విధానం సరైంది కాదన్నారు. రాష్ట్రంలో విద్యుత్తు ఛార్జీల పెంపు అసలు కన్నా కొసరు చాలా ఎక్కువగా ఉందన్నట్లుందన్నారు. ఫిక్స్ ఛార్జీలు, సర్వీస్ ఛార్జీలు, కస్టమర్ ఛార్జీలు, విద్యుత్తు సుంకం, ఇందన సర్దుబాటు ఛార్జీలు, ప్రీపెయిడ్ స్మార్ట్ మీటర్ల నిర్వహణ ఖర్చు, నష్టాల భారం, భవిష్యత్తు అవసరాల ఖర్చు డొమెస్టిక్ బిల్లుల్లో కనబరిచిన వాటిని వసూలు చేస్తున్నారన్నారు. 2021లోనే రూ.369వేల కోట్లు వసూలు చేశారని ఈవసూళ్లు చట్ట విరుద్ధమన్నారు. విద్యుత్తును కూడా రీఛార్జి చేసుకుంటేనే విద్యుత్తు వినియోగం అమలు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. విద్యుత్తు బిల్లులు 2022 విద్యుతునత సంస్కరణ బిల్లు పేరిట కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పూర్తిగా కార్పొరేట్, ప్రైవేటీకరణ చేయబోతోందని ఇది రాజ్యాంగ ఫెడరల్ విధానానికి విరుద్ధమైన అంశమన్నారు. రాష్ట్రంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్నాయని, కడప జిల్లాలో ఇప్పటికే రైతులు ఖరీఫ్ పంట నష్టపోయారన్నారు. రబీ పంట కోసం ఆశగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. మార్క్‌ఫెడ్ ద్వారా ఆర్బీకేలకు సరఫరా అవ్వాల్సిన ఎరువులు, గ్రామాలకు తెచ్చి రైతులకు అందించాల్సిన వాటిని ప్రైవేటు దుకాణాల డీలర్లకు గంపగుత్తగా అమ్ముతున్నారని దీనిని అధికారులు, పాలకులు అడ్డుకోవడం లేదన్నారు. కౌలు రైతులను జగన్ సర్కారు పట్టించుకోవడం లేదని రైతులకు ఇచ్చే పథకాలు అన్నీ కౌలు రైతులకు వర్తింపజేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు గిలక రాజు, ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి నాగేష్, సీపీఎం నాయకులు సుబ్బరాయుడు, బాబయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలు పంపిణీ



దువ్వూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని పుల్లారెడ్డిపేట ఎస్సీ హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు సోమవారం బీజేపీ సిద్దాంత కర్త పండిట్ దీనదయాల్, ఉపాధ్యాయ 107వ జయంతి సందర్భంగా విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ మండలాధ్యక్షుడు రాజగోపాల్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు హరికృష్ణలు మాట్లాడుతూ దీనదయాల్ ఉపాధ్యాయ జీవిత చరిత్రను, ఆయన సిద్ధాంతాలను వివరించారు. కార్యక్రమంలో విద్యార్థులు, హాస్టల్ సిబ్బంది బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## తూనికలు కొలతల్లో జాప్యం చేస్తే కఠిన చర్యలు

జిల్లా అధికారి నాగరాజు

పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః



తూనికలు కొలతల్లో వ్యత్యాసాలు వస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా తూనికల కొలతల అధికారి నాగరాజు అన్నారు. సోమవారం స్థానిక తహశీల్దారు కార్యాలయంలో ప్రభుత్వ చౌకదుకాణాల్లో తూనికల యంత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో 56 ప్రభుత్వ చౌకదుకాణాలు ఉన్నాయని ప్రతి చౌకదుకాణంలోను తూనికల యంత్రాలను పరిశీలించి వెరిఫికేషన్ సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు ప్రతి యంత్రానికి ముద్ర వేసినట్లు తెలిపారు. 44 యంత్రాలకు ముద్రలు వేశారు. తూనికల కొలతల్లో ఎలాంటి అవకతవకలు జరిగినా 9885217776కుసంప్రదించాలని కోరారు.

## శ్రీవారు, శ్రీదేవి, భూదేవిలకు పవిత్రాల సమర్పణ



తంబళ్లపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలం కోసువారిపల్లెలోని శ్రీప్రసన్న వెంకటేశ్వర ఆలయంలో పవిత్రోత్సవాల సందర్భంగా సోమవారం స్వామి వారితో పాటు శ్రీదేవి, భూదేవిలకు పవిత్రోత్సవాల సమర్పణ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఉదయం స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈవో వరలక్ష్మి ఆధ్వర్యంలో టీటీడీ ప్రధాన అర్చకుడు కృష్ణప్రసాద్ భట్టార్, అర్చకుడురమేష్ బాబు వేద పారాయణ దారులు అమర్‌నాథ్ స్వామి, లక్ష్మీకాంత్ స్వామిలు వారితో పాటు శ్రీదేవి, భూదేవిలకు 12 మంది మూల విరాట్లకు శ్రీప్రసన్న ఆంజనేయస్వామి వారికి పవిత్రాల సమర్పణ జరిగింది. తొలుత స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ముని చంగల్ రాయులు, ఆలయ ఇన్‌స్పెక్టర్ దుష్యంత్‌కుమార్, మండల నలుమూలల నుంచి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి ముర్రజాతి బర్రె మృతి



సుండుపల్లి, సెప్టెంబర్ 25ప్రభాతవార్త:

మండలంలోని ముదుంపాడు గ్రామ పంచాయతీ పింఛారెడ్డివారిపల్లెలో విద్యుత్ షాక్‌తో ముర్రజాతి బర్రె ఆదివారం మృతి చెందినట్లు పాడి రైతు ప్రతాప్ రెడ్డి తెలిపారు ముర్రా జాతి నాలుగు గేదెలను మేపుకొని జీవనం సాగిస్తున్నానని, గేదెలను మేపుకొని తిరిగి ఇంటికి వస్తుండగా పింఛారెడ్డివారిపల్లిలో అతి తక్కువ ఎత్తులో గల ట్రాన్స్‌ఫార్మర్ తగిలి గేదె మృతి చెందిందని ఆవేదన వ్యక్తం చేశారు. గేదె ఖరీదు రూ.లక్ష ఉంటుందన్నారు. పశు సంవర్ధక శాఖ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించారు. అంతేకాక అతి తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేసి రాబోవు రోజులలో ప్రమాద నివారణ కావించాలన్నారు. అలాగే ప్రభుత్వం నుండి ఆర్థిక సాయం అందేలా చూడాలని పాడి రైతు ప్రతాప్‌రెడ్డి కోరారు.

## 26, 27న ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ఈనెల 26వ, 27 తేదీల్లో బద్వేలు జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎస్‌జీఎఫ్ క్రీడా ఎంపికలు జరుగుతున్నాయని హెచ్ఎం జీవీ సుబ్బారెడ్డి తెలిపారు. దీనిని పురస్కరించుకొని వి.విజయకుమార్‌రెడ్డి, రమేష్ రాజా, బాల బాలికలకు 20వేల రూపాయలు విలువైన క్రీడా దుస్తులు అందజేశారు. వీరికి హెచ్ఎం మరియు పీడీలు కృతజ్ఞతలు తెలిపారు.

## బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

దువ్వూరు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:



సమాజంలో బాల్య వివాహాలు చేయడంచట్టరీత్యా నేరమని వాటిని అరికట్టడంలో సచివాలయంలో పనిచేస్తున్న మహిళా పోలీసులపై ఉందని మండల ప్రత్యేక అధికారి ఓబులేసు నందన్ అన్నారు. సోమవారం స్థానిక తహసీల్దారు కార్యాలయంలో స్పందన, గృహ నిర్మాణం, బాల్య వివాహాలు, వివిధ అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వల్ల బాలికల ఆరోగ్య పరిస్థితి దెబ్బతింటుని వాటిని నిరోధించాలన్నారు బాల్యవివాహాల పట్ల బాలికల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు.ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే ఐసీడీఎస్‌దృష్టికి తీసుకెళ్లాలన్నారు. గృహ నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. గృహ నిర్మాణంలో పురోగతి కనిపించాలని చింతకుంట, దువ్వూరు, గుడిపాడు, ఎడమడక జగనన్న కాలనీలలో ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. స్పందన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం తహసీల్దారు రమాకుమారి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ అధికారులు భూ రీ సర్వేకార్యక్రమాన్ని పూర్తి చేయాలని అలాగే పంట నమోదు వ్యవసాయ సిబ్బందితో కలిసి పరిశీలించి పంట నమోదు చేయాలన్నారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులు పాల్గొన్నారు.

## తోటోత్సవంలో వినాయకున్ని దర్శించుకున్న భక్తులు

– విశేష సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు



బద్వేలు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

పట్టణంలోని సిద్దవటం రోడ్డు, ఎన్‌జీవో కాలనీ ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయకునికి 8వ రోజు సోమవారం వివిధ రకాల ప్రత్యేక పూజలను ఉత్సవ కమిటీ సభ్యులు బోవిళ్ల యానాదరెడ్డి, కొండారెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి, సుధాకర్, కరెంటు నరసారెడ్డి, శ్రీనివాసులరెడ్డి, కృష్ణారెడ్డితో పాటు పలువురి ఆధ్వర్యంలో నిర్వహించారు. వినాయక చవితి ఉత్సవాలకు సహకరించిన ప్రత్యేక ఉభయదారులకు స్వామి వారి సన్నిధిలో విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి తోటోత్సవ కార్యక్రమాన్ని జిల్లాకే తలమానికంగా వివిద రకాల ఆకులు, కూరగాయలు, పండ్లు, దేవుని బొమ్మలతో ప్రత్యేకంగా చేపట్టిన అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకుంది. విశేష సంఖ్యలో భకక్తులు తరలివచ్చి తోటోత్సవం తిలకించి ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన ప్రసాదాలను స్వీకరించారు.కార్యక్రమంలో ఉత్సవకమిటీ సభ్యులు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా గణనాథుని నిమజ్జన కార్యక్రమం

పులివెందుల రూరల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



పులివెందులలోని నాల్గో వార్డులోని గాంధీనగర్ కాలనీలో ఉన్న కౌన్సిలరు పార్నపల్లె కిషోర్ ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా 7వ రోజు గణనాథుని నిమజ్జన కార్యక్రమం కన్నుల పండుగలా జరిగింది. పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం లడ్డూ వేలంపాట నిర్వహించగా జంజాల మహేష్ ఆధ్వర్యంలోని గాంధీనగర్ యూత్ రూ.1.03లక్షలకు వేలం పాడి లడ్డూను దక్కించుకున్నారు. కార్యక్రమంలో యువత భారీగా తరలి వచ్చారు. మహిళా భక్తులు సైతం నృత్యాలతో వినాయకుడిని పురవీధులలో ఊరేగింపుగా తీసుకువెళ్లారు. ఇనగలూరు వద్ద ఉన్న రాజసేతుసాగర్‌లో వినాయకుడి నిమజ్జనం నిర్వహించారు.

## గజవాహనంపై శ్రీదేవి, భూదేవి, శ్రీరంగనాథులు

పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



పులివెందులలో వెలసిన శ్రీరంగనాథస్వామి ఆలయ నూలుపూజోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథుడు గజవాహనంపై కూర్చొని భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలి

– మండల వ్యవసాయాధికారి



జమ్మలమడుగు, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ముద్దనూరు మండలం ఆరవేటిపల్లి గ్రామంలో పంట నమోదు జరిగే కార్యక్రమాన్ని మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదు చేయించుకొనుటకు ఈనెల 30వ తేదీ చివరి తేదీ అని ఖరీఫ్‌లో సాగు చేసిన అన్ని పంటలను ప్రతి రైతు ఆర్బీకే సిబ్బందిని సంప్రదించి పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. ఏ ఒక్క రైతు కూడా సాగు చేసిన పంటలను పంట నమోదు కాకుండా ఉండకుండా జాగ్రత్త పడాలని రైతులను కోరారు. ఇప్పటికి ముద్దనూరు మండలంలో 3878 మంది రైతులకు గాను 11291 ఎకరాల్లో పంట నమోదు చేయడం జరిగిందన్నారు. ఆర్‌బీకే సిబ్బంది సర్వే నంబర్ల వారీగా పంటలను పరిశీలించి పంట నమోదు చేయాలని కోరారు. పంట నమోదు జరిగిన సర్వే నంబర్లకు అతెంటికేషన్ ప్రక్రియ పూర్తి చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది టి.ప్రశాంత్‌కుమార్, గ్రామ నౌకర్ రెడ్డన్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించండి

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని మానవ హక్కుల కౌన్సిల్ జిల్లా కార్యనిర్వహణ ఇన్‌ఛార్జి గూడూరు రామచంద్ర కోరారు. వేంపల్లెలో సోమవారం ఎంఈవోను కలిసి ఆయన వినతిపత్రం సమర్పించారు. పాఠశాలల్లో సమాచార హక్కు చట్టం 2005ను అమలు చేయాలని, విద్యాహక్కు చట్టాన్ని అమలు చేయాలన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను ప్రైవేటు విద్యాసంస్థల్లో అమలు చేస్తూ ప్రభుత్వం నిర్దేశించిన మౌలిక సదుపాయాలు తప్పకుండా అమలు చేసి విద్యార్థుల హక్కులకు భంగం వాటిల్లకుండా చూడాలన్నారు. ప్రైవేటు విద్యా సంస్థలపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల విధులకు సకాలంలో హాజరై ప్రభుత్వ పాఠశాలల్లో సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థుల పట్ల గురుతర బాధ్యత కలిగి ఉండాలని తెలిపారు.

## రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు స్వామి వివేకానంద విద్యార్థులు

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



వేంపల్లె జడ్పీ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలలో వేంపల్లె స్వామి వివేకానంద స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభ కనపరిచారు. అండర్17 విభాగంలో బాలుర విభాగం నుండి విష్ణువర్ధన్‌రెడ్డి, బాలికల విభాగంలో కె.మహిత, కె.లలితలు ఎంపికయ్యారు. అండర్14 విభాగంలో బాలుర విభాగం నుండి కె.జగదీశ్వర్‌రెడ్డి, బాలికల విభాగంలో కె.సాహిత్యలు ఎంపికయ్యారు. అండర్17 విభాగంలో ప్రతిభ చూపిన వారు ఈనెల 30న గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. పీఈటీ పద్మజను ప్రత్యేకంగా అభినందించారు. ఈ గెలుపు పట్ల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

వీరపునాయునిపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



వీరపునాయునిపల్లె మండలంలోని ఎరువుల దుకాణాలను సహాయ వ్యవసాయ సంచాలకులు నరసింహారెడ్డి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా ఎరువుల రికార్డులను పరిశీలించారు. ఎరువుల నిల్వలు, ఈపాస్ మిషన్ నిల్వలు, స్టాక్ రిజిస్టరులోని బ్యాలెన్స్‌లను వ్యత్యాసం లేకుండా చూసుకోవాలన్నారు. ఎరువులను ఎమ్మార్పీ ధరల కంటే ఎక్కువ అమ్మరాదని తెలిపారు. వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మాత్రమే అమ్మాలని తెలిపారు. అలాగే ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన ప్రతి రైతు ఈనెల 30వ తేదీలోపు పంట నమోదు చేయించుకోవాలన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 4214మంది రైతులకు గాను 14742 ఎకరాలు పంట నమోదు చేశారన్నారు. ఇంకా ఖరీఫ్‌లో పంట సాగుచేసిన రైతులు ఎవరైనా మిగిలి ఉంటే వెంటనే పంట నమోదు చేసుకోవాలన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులు సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బందిని సంప్రదించి వివరాలు సరిచూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారి శ్యాంబాబు పాల్గొన్నారు.

## దేశ సేవలో దీన్‌దయాళ్ పాత్ర అనితరమైంది

వేంపల్లె, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



భారతదేశానికి బీజేపీ సిద్ధాంతకర్త, జనసంఘ్ వ్యవస్థాపకుడు పండిట్ దీనదయాల్ ఉపాధ్యాయ చేసిన సేవలు అనితరమైనవని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాలి హరిప్రసాద్ అన్నారు. దీనదయాల్ జయంతి సందర్భంగా వేంపల్లెలో ఆయన చిత్రపటానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ ఏకాత్మ, మానవతావాదం, సిద్ధాంతాలను రచించి దేశానికి ఎనలేని సేవలు చేసిన మహనీయుడు అని కొనియాడారు. సబ్ కాసాత్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్‌లో భాగంగా అన్ని వర్గాల వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సుష్మా, మహేశ్వరి, బీజేపీ మండల అధ్యక్షులు సునీల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## జనంలోకి చంద్రబాబును వెళ్లకుండా చేసేందుకే జగన్ పన్నాగం



రాజంపేట అర్బన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడుకు ప్రజల్లో లభిస్తున్న ఆదరణ చూసి ఓర్వలేకే జనంలోకి వెళ్లకుండా చేసేందుకే రాష్ట్ర ప్రభుత్వం పన్నాగం పన్నిందని అందులో భాగమే అక్రమ కేసులు పెట్టి ఆయనను అరెస్ట్ చేసిందని రాజంపేట సీనియర్ నేత చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. సోమవారం రాజంపేటలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజా వ్యతిరేకపాలనపై చైతన్యం చేస్తుండడంతో జగన్ పరిపాలన పట్ల ప్రజలు విసిగిపోయారని పేర్కొన్నారు. ప్రజల్లో వచ్చిన మార్పును చూసి చంద్రబాబును ఎలాగైనా జనంలోకి వెళ్లకుండా చేసేందుకే స్కిల్‌డెవలప్‌మెంట్ కేసును తెరమీదకు తీసుకువచ్చి అరెస్ట్ చేశారని పేర్కొన్నారు. చంద్రబాబును అరెస్ట్ చేసి 18 రోజులు కావస్తున్నా ఇంతవరకు ఒక్క ఆధారం చూపలేకపోయారని ధ్వజమెత్తారు. అంతేగాకుండా తాజాగా సిఐడి మరికొన్ని రోజులు చంద్రబాబును కస్టడి కావాలని ఎసిబి కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. సిఐడి అడిగిన ప్రశ్నలకు తమ పార్టీనేత సూటిగా సమాధానాలు చెప్పినా ఇంకా ఏమి విచారిస్తారని ప్రశ్నించారు. న్యాయస్థానాలంటే బాబుకు ఎంతో గౌరవమని, అందుకే మన్నించి విచారణను ఎదుర్కొంటున్నారన్నారు. ప్రజానేతను ఎన్ని రోజులు జైల్లో పెడతారో అంతమూల్యం జగన్‌సర్కార్ చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రజావ్యతిరేకత ఇప్పటికే మూటకట్టుకున్న జగన్‌సర్కార్ తెలుగుదేశంపార్టీని అణగదొక్కి వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షం లేకుండా అధికారంలోకి రావాలనుకునే పక్కా కుట్ర జగన్ చేస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల అభిమానాన్ని చూరగొని అధికారంలోకి రావాలే తప్ప ప్రతీకారం, కుట్ర రాజకీయాలు, దుష్టపన్నాగంతో ప్రజల మద్దతు పొందలేరన్నారు. అరాచక, నిరంకుశవాదులు చరిత్రలో ఎప్పుడూ విజయం సాధించిన దాఖలాలు లేవని, అధికారం చూసి మురిసిపాటు పడితే ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. రాష్ట్ర చరిత్రలో సహజ సంపదను, పేదల రక్తాన్ని జగన్ సర్కార్ తాగినట్లు ఎప్పుడూ జరగలేదన్నారు. జెపి వెంచర్స్ పేరుతో రాష్ట్రంలో ఇసుక మాఫియా ఏర్పడి వేల కోట్ల సొమ్ము పట్టపగలే పంపకాలు చేసుకుని దండుకున్న చరిత్ర వైకాపా సర్కార్‌దేనన్నారు. నకిలీ మద్యాన్ని సొంతంగా సృష్టించి కొన్ని రెట్లు ధరలు పెంచి ప్రతి నెలా వందలాది కోట్లు ఎవరి జేబుల్లోకి వెళుతున్నది రాష్ట్ర ప్రజలకు తెలుసు అన్నారు. చివరకు వ్యవసాయానికి, రైతులకు బిగించే మీటర్లలోను దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా కొన్నిరెట్లు పెంచి వేల కోట్లు దోచుకున్నదన్నారు.

# మధుళ్లపల్లె చిన్నసుబ్బరాజ సేవలు మరువలేనివి

– మున్సిపల్ ఛైర్మన్ వాకమళ్ల






బద్వేలు అర్బన్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త:

ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేసిన రిటైర్డ్ ఎల్‌ఎఫ్ఎల్ ఉపాధ్యాయుడు మదుళ్లపల్లె చిన్న సుబ్బరాజ సేవలు మరువలేనివని మున్సిపల్ ఛైర్మన్ వాకమల్ల రాజగోపాల్‌రెడ్డి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీవీఎన్ ప్రసాద్, అడ్వకేట్ చంద్ర ఓబుల్‌రెడ్డి, మానవతా అధ్యక్షుడు నాగిరెడ్డి శంకర్‌రెడ్డి, యాదాళ్ల కృష్ణమూర్తి, తులసి శివనారాయణ, 8వ వార్డు ఇన్‌ఛార్జి ఖాజావల్లీ, తుమ్మలపల్లె సురేష్‌బాబుతో పాటు పలువురు ఆర్యవైశ్య సభ్యులు అన్నారు. సోమవారం మదుళ్లపల్లె చిన్న సుబ్బరాజ వైకుంఠ సమారాధన కార్యక్రమం టీటీడీ కల్యాణమండపంలో వారి కుమారులు మధుళ్లపల్లె సునీల్‌కుమార్, కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముకులు, వారి బంధువులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆర్అండ్‌బీ బంగ్లా వద్ద సుమారు 200 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆర్యవైశ్య ప్రముఖులు, నాయకులు మాట్లాడుతూ మధుళ్లపల్లె చిన్న సుబ్బరాజా మరణం చాలా బాధాకరమని, మంచితనానికి మారుపేరుగా నిలిచి పలువురి హృదయాలలో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. విధి నిర్వహణలో ఏ మచ్చా లేకుండా పదవీ విరమణ పొందిన అనంతరం కుటుంబ సభ్యులతో ఎంతో సంతోషంగా గడుపుతూ తోటి రిటైర్డ్ ఉద్యోగులతో కలిసి మెలసి ఉంటున్న సమయంలో అకాల మరణం జీర్ణించుకోలేకపోతున్నామని ఆయన ఎక్కడున్నా ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, హజరత్, టి.సత్యనారాయణ, మురళీ, శ్రీధర్, అశోక్‌రెడ్డి, టీచర్ మహేష్‌తో పాటు పలువురు నాయకులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

– లక్కిరెడ్డిపల్లి సీఐ వరప్రసాద్



గాలివీడు, సెప్టెంబర్ 25(ప్రభాతవార్త):

రోడ్డు భద్రతా నియమాలను పాటించకపోవడంతో యువత విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని లక్కిరెడ్డిపల్లె సీఐ వరప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక ఆర్ఆర్ కళాశాలలో ఎస్ఐ వెంకటశివకుమార్‌తో కలిసి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరం అని తెలిసినా అదే చేస్తూ ప్రాణాలు కోల్పోయి ఎన్నో ఆశలు పెట్టుకున్న తల్లిదండ్రులకు పుత్రశోకం మిగిలిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు వాహనాన్ని నడిపే ముందు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ పట్ల నిర్లక్ష్యం చేయరాదని, సెల్‌ఫోన్ డ్రైవింగ్‌ను పూర్తిగా నివారించాలన్నారు. మితిమీరిన వేగంతో, మద్యం సేవించి వాహనాలు నడపరాదని అన్నారు. చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు క్షతగాత్రులకు మాత్రమే కాకుండా ఆత్మీయులకు కూడా బాధను కలిగిస్తాయని, విద్యార్థులు రోడ్లపై డ్రైవింగ్ చేసేటపుడు జాగ్రత్తగా ఉండాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంఈఓ కార్యాలయంలో మేరీ మట్టి మేరాదేశ కార్యక్రమం




పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః

మేరీ మట్టి మేరాదేశ్ కార్యక్రమంలో భాగంగా పీలేరు మండల విద్యా శాఖ ఆధ్వర్యంలో మట్టికా నమన్ కార్యక్రమాన్ని ఘ నంగా నిర్వహించడం జరిగింది. స్థానిక అయ్యప్ప రెడ్డి కాలనీ , జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల జడ్పీ ఉన్నత ప్రధాన పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, బోధనా సిబ్బంది విద్యార్థులు కలశంలో మట్టిని సేకరించి దేశ నాయకులు చిత్ర పటాలతో మేరీ మట్టి మేరా దేశ్ నినాదాలతో పట్టణ పురవీధులలో ఊరేగింపుగా మండల విద్యాశాఖ కార్యాలయం వరకు వచ్చారు. వారు సేకరించిన మట్టిని మండల విద్యాశాఖ కార్యాలయం వరకు వచ్చారు. సేకరించిన మట్టిని సేకరించి దేశ నాయకులు చిత్రపటాలతో మేరీ మట్టి మేరా దేశ్ నినాదాలతో పట్టణ పురవీధుల లో ఊరేగింపుగా ఎంఈఓ కార్యాలయం వరకు వచ్చారు. ఈసందర్భంగా ఎంఈఓ లోకేశ్వరరెడ్డి,పద్మావతి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన వారిని గౌరవించుకునేందుకు ఈప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా గ్రామం మండలం, జిల్లా, రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో నిర్వహించబడుతుందన్నారు. మన రాజధాని ఢిల్లీలో కొత్తగా నిర్మించిన పార్లమెంటు ఆవరణంలో గల ఉద్యానవనంలో సేకరించిన మట్టిని వేయడం జరుగుతుందని తెలిపారు. ఆజాదీకా అమత మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా ఈ ముగింపు ఉత్సవాలు జరుపుకుంటామ న్నారు. ఈకార్యక్రమంలో ఉన్నత పాఠశాలల నుంచి సేకరించిన మట్టిని ఓ కలశంలో పొందుపరిచారు. విద్యార్థులందరిచేత పంచ్ ప్రాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అయ్యప్పరెడ్డి కాలనీ జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం పౌజియా బేగం, ఉపాధ్యాయులు జానం సుజాత, సంపూర్ణమ్మ, స్వప్నలత, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పథకాలపై విస్తత ప్రచారం కల్పించండి



పీలేరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్తః

రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య రంగంలో విప్లవాత్మకమైనటువంటి పథకాలను ప్రవేశపెట్టిందని అవన్నీ మారుమూల నివసిస్తున్న గ్రామీణ ప్రజలకు చేరువయ్యేలా ఆరోగ్య సిబ్బంది విస్తత ప్రచారం కల్పించాలని జాతీయ ఆరోగ్య మిషన్ జిల్లా ప్రోగ్రామ్ మానిటరింగ్ అధికారి డాక్టర్ లోకవర్ధన్ పేర్కొన్నారు. కేవి.పల్లె మండలంలోని గర్నిమిట్ట పీహెచ్‌సీని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. ఈసందర్భంగా వైద్యాధికారులు మరియు సిబ్బందితో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంలో భాగంగా ప్రతి వ్యక్తికిఅవసరమైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని మరియు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని మరియు ఆరోగ్య పథకాలపై వారికి పూర్తి అవగాహన కల్పించాలని ఆదేశించారు. ప్రతి గర్భవంతికి ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన జననీసురక్ష యోజన, ఆరోగ్య, ఆసరా, తల్లిబిడ్డ వాహన సేవల పట్ల అవగాహన కల్పించాల్సిన బాధ్యత ఆరోగ్య సిబ్బందిదేనన్నారు. ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషనల్ భాగంగా ఆరోగ్య కేంద్రానికి వచ్చే అందరు వ్యక్తుల్ని ఎలక్ట్రానిక్ హెల్త రిజిస్టర్ నందు నమోదుచేయాలన్నారు. తద్వారా వారికి త్వరితగతిన సేవలు అందుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ శ్యామల, రేష్మా, సామాజిక ఆరోగ్యఅధికారిణి భాగ్యలక్ష్మీ, రమాదేవి, గిరిధర్‌రెడ్డి, పురుషోత్తం, రుక్మిణి, జలత, గీతారానిలు పాల్గొన్నారు.

## సీఎం జగన్ హయాంలోనే గడపగడపకు సంక్షేమ పథకాలు

పులివెందుల, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :



కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలోని మిస్సమ్మ బంగళా, బయమ్మ తోట సచివాలయాల పరిధిలోని ప్రాంతాలలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఎన్నికలలో జగన్‌మోహన్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డిలకు మద్దతుగా నిలవాలని ప్రజలకు తెలిపారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ వల్లెపు వరప్రసాద్, వైకాపా నాయకులు, పాల్గొన్నారు.

## మా భూములకు హద్దులు చూపండి సారూ...!

తహశిల్దారకు స్పందనలో ఫిర్యాదు

నందలూరు, సెప్టెంబరు 25 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని ఎర్రచెరువుపల్లె పంచాయతి పరిధిలో ఉన్న పూసలకాలని వాసులు సోమవారం తహశీ ల్దారుకు స్పందనలో తమ భూములకు హద్దులు చూపించమని ఫిర్యాదు 10 మంది ఇవ్వ దం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దకాలంగా అంటే మాకు 2018లో సర్వేనంబరు 197-బి 16 మంది కుటుంబాలకు ఒక ఎకరా చొప్పున భూమిని కేటాయించి దానికి సంబంధించిన డి-ఫారం, పాసుబుక్కు అందజేశార ని, అందుకు సంబంధించిన ఆ భూమి యొక్క హద్దులు, కొలతలు వేసి ఇవ్వడంలో సర్వేయర్లు ముందుకు రాకపోవడతో మేము ఎన్నిసార్లు ముందున్న తహశిల్దారులకు వినతిపత్రాలు ఇచ్చామని, కాని ఎటువంటి ఫలితం లేదని వారు అన్నారు. ఈ విషయమై అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు స్పందనలో ఫిర్యాదులు కూడా అందించామని అందుకు ఈ మండలంలో ఉన్న తహశిల్దారు, సిబ్బంది స్పందన లెటర్, ఫోన్‌ద్వారా విషయం తెలుసుకుని వారికి హద్దులు చూపించామని ఆ ప్రాంత ప్రజలు ప్రస్తుతం తహశిల్దారు వైఎస్ సత్యానంద్‌కు వివరంగా తెలియజేశారు. అనంతరం తహశిల్దారు మాట్లాడుతూ మీకు ఈ విషయంలో తగిన న్యాయం త్వరలోనే నేను, సర్వేయర్ వచ్చి ఈ ప్రాంతాన్ని సందర్శించి మీ భూములకు హద్దులు కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది.

## రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో అన్నమాచార్య విద్యార్థుల ప్రతిభ

రాజంపేట అర్బన్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త



మూడో రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో అన్నమాచార్య విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు పతకాల పంట పండించారు. 3 రోజుల పాటు వైజాగ్ జిల్లా మదురవాడలో 2 రోజుల పాటు జరిగిన పోటీల్లో ఒక బంగారు పతకం, 6 రజత పతకాలు సాధించారని ఎఐటీఎస్ వైస్ ప్రెసిడెంట్ చొపా యల్లారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణలు పేర్కొన్నారు. పతకా లు సాధించిన సందర్భాన్ని పురస్కరించుకుని సోమవారం ఏర్పాటు చేసిన అభినందనసభలో 58 కిలోల విభాగంలో పసిడి పతకం సాధించిన బీటెక్ ఫైనలియర్ విద్యార్థి టి.నరసింహపవన్‌రెడ్డిని అభినందించారు. అలాగే ఫైనలియర్‌కు చెందిన కె.సాయివిఘ్నేశ్వర్‌రెడ్డి, తృతీయ సంవత్సరం చదువుతున్న కె.హరినాధ్‌నాయుడు, ద్వితీయ సంవత్సరం చదువుతున్న వై.దినేష్‌కుమార్‌లను అభినందించారు. వీరంతా ఈనెల 25 నుంచి అక్టోబరు 2 వరకు గుజరాత్‌లో జరిగే 3వ జాతీయ స్థాయి కుస్తీ పోటీల్లో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగమణి పేర్కొన్నారు.

## మండల వ్యాప్తంగా లడ్డు వేలం, పాటలు, నిమజ్జనాలు

సుండుపల్లి, సెప్టెంబర్ 25ప్రభాతవార్త:



మండల వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు వినాయక విగ్రహాల దగ్గర వారం రోజులుగా పూజల అనంతరం శనివారం రాత్రి లడ్డు వేలం, పాటలు, కలశం చెంబు, రూపాయి బిల్ల చెరుకు గడల వేలం జరిగాయి. ఆదివారం వినాయకుని ప్రత్యేక పూజలు అనంతరం అన్నధాన కార్యక్రమాలు జరిగాయి. డప్పు వాయిద్యాలతో బాణ సంచాలు పేలుస్తూ గణనాథుని ఊరేగింపు పురవీధు లలో నిర్వహించారు. అలాగే మండల వ్యాప్తంగా పలు గ్రామ పంచాయతీలలో ఏర్పాటు చేసిన గణనాథులను కృష్ణారెడ్డి చెరువులోకి నిమజ్జనానికి తరలించారు. తిమ్మసముద్రం గ్రామం, కొత్తపల్లిలో వినాయక స్వామి లడ్డు వేలం పాటలో మురళీరెడ్డి రూ.53వేలకు, గణేశుని బొడ్డులో రూపాయి వేలం రూ.5700, కలశం చెంబు వేలంలో దక్కించుకున్నది. దేవపట్ల చంద్రిక రూ.20,000, తిమ్మ సముద్రం మాదిగ పల్లిలో వినాయకుడి దగ్గర ఉంచిన 5 కేజీ లడ్డు వేలం పాట లో సగభాల జయన్న కుమారుడు వెంకటరమణ రూ.50,000లకు, ఆనంద నగర్‌లో వినాయక చవితి మండపం వద్ద లడ్డు 32 వేల రూపాయలకు అరటికా యల వెంకటరమణ, కలశం చెంబు షర్మిలమ్మ రూ.7 వేలు, నాగలక్ష్మీ రూపాయి బిళ్ళ 3200, దేవుని మండపం వద్ద పెట్టిన చెరుకు గడలు కృష్ణప్రసాద్ 1600 రూపాయలకు, అలాగే మండల కేంద్రానికి సమీపంలోని చెన్నమశెట్టిపల్లిలో లడ్డు ను వెంకటరమణ 25 వేలకు దక్కించుకున్నారు. అలాగే కలశం చెంబు 8000 రూపాయలకు జగిలి లక్ష్మమ్మ దక్కించుకోగా, రూపాయి బిళ్ళను 6000 రూపా యలకు చెన్నశెట్టి కార్తీక్ వేలం పాటలో దక్కించుకున్నట్లు రాయవరం గ్రామ పంచాయతీ దేవాండ్ల పల్లెలో నిర్వహించిన లడ్డువేలంలో రామకృష్ణ కుటుంబం 72 వేల రూపాయలకు లడ్డును